## నూతన చైర్మన్‌కు పొంగులేటి శుభాకాంక్షలు





**సూర్యా ప్రతినిధి ఖమ్మం :** ఆదివారం హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబును రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం 22, జులై 2024





# సెల్యూట్ ఆఫీసర్



- ఫ్రెండ్లీ పోలీస్‌కు మారుపేరు యస్ కె నాగుల్ మీరా.
- సామాన్యులతో సైతం సన్నిహితంగా మెలగడమే ఆయన జీవన శైలి.
- దురదృష్టవశాత్తు ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు తక్షణమే చేరుకుని తగు చర్యలు చేపట్టే మానవతావాది.....

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** యస్ కె నాగుల్ మీరా చింతకాని పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. చేసేది పోలీసు ఉద్యోగమైన సామాన్యులతో సన్నిహితంగా మెలగడమే ఆయన జీవనశైలి. మండల పరిసర ప్రాంతాలలో ఎక్కడైనా,ఏ టైం అయినా ప్రమాదం శాత్తు ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే సంఘటన స్థలానికి తన సిబ్బందితో చేరుకొని క్షతగాత్రులను హటాహుటిన చేరుకుని 108అంబులెన్సు కోసమే చూడక తక్షణమే తన పోలీస్ వాహనం లోనే క్షతగాత్రులను హాస్పిటల్ కి తరలించే తీరు అభినందనీయం. 2వ పేజీలో...



## చింతకాని మండలంలో
# ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటో కారు డీ
- ఇద్దరు మృతి పలువురికి తీవ్ర గాయాలు

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** చింతకాని మండలం జగన్నాధపురం వద్ద ఖమ్మం-బోనకల్ ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెంది పలువురికి గాయాలైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం నుండి బోనకల్ వైపు వెళుతున్న టీఎస్ 28 టీబి 2046 నెంబర్ గల ఆటోను విజయవాడ నుండి ఖమ్మం వస్తున్న టీఎస్ 04 SK 9979 సఫారీ కారు అతివేగంతో ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయాణికులు మృతి చెందడంతో పాటు పలువురికి తీవ్ర గాయాలు అయినాయి. 2లో

## జీవనాధారమైన జీవాలు మృత్యువాత



- గూడ్స్ రైలు ఢీకొని 20 గొర్రెలు మృతి
- లబోదిబో మంటున్న బాధితుడు

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని బరిలో బానోత్ ఉత్తేజ్

విజయం ఖాయమంటున్న యూత్ నాయకులు



2లో



## భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారి

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

2లో

# సెల్యూట్ ఆఫీసర్








**మొదటి పేజీ తరువాయి**

గాయాల పాలైన వారిని కాపాడే ప్రయత్నంలో వీరి తాపత్రయం వర్ణించలేనిది చింతకాని మండల కేంద్రంలో గల పోలీస్ స్టేషన్లో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నేటి వరకు ఎన్నో సందర్భాలలో వాహనాల యాక్సిడెంట్లు జరిగినప్పుడు యస్ కె నాగుల్ మీరా తన బాధ్యతలు నిర్వహిస్తూ తన సన్నిహితుల కే ప్రమాదం జరిగినట్లుగా భావించి తన చేతులతో క్షతగాత్రులను కాపాడుటకు ఏమాత్రం వెనకాడబోరు రక్తపు మడుగులలో ఉన్న ఆర్తనాధులను సైతం తన భుజాలపైఎత్తుకొని పోలీస్ వాహనం ద్వారా ఆసుపత్రికి చేర్పించి వైద్య చికిత్సలు అందించడంలో ఎప్పుడూ ముందుంటారు. ఖమ్మం నుంచి విజయవాడ వెళ్లే ప్రధాన రహదారి పై నిత్యం ఏదో ఒక ప్రమాదకర సంఘటనలు సంభవిస్తూనే ఉన్నాయి. చింతకాని మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా బాధ్యతలు చేపట్టిన నాటినుండి అత్యవసర సమయాలలో ఆయన స్పందించే తీరు చూస్తే ఆశ్చర్య పోవాల్సిందే. సామాజిక బాధ్యత కనీస స్పృహ కోల్పోయిన నేటి సమాజంలో ఏం జరిగినా నాకెందుకులే అనుకుని తమదారి తాము వెళ్ళే ఈ రోజుల్లో సమాజం పట్ల బాధ్యతగల పోలీస్ ఆఫీసర్ గా నిజాయితితో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ విపత్కర పరిస్థితుల్లో యాక్సిడెంట్స్ లలో గాయాల పాలైన వారికి ధైర్యాన్ని చెబుతూ హాస్పిటల్స్ కు చేరవేసే దానిలో ఎప్పుడు ముందుంటారు. ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన నాటినుండి నేటి వరకు ఒక పోలీస్ ఆఫీసర్ గా తన స్థానంలో ఉంటూ స్టేషన్ కు వచ్చే పలు రకాల సమస్యలను తనదైన శైలిలో పరిష్కరిస్తూ మండలంలో తనదైన ముద్ర వేసుకున్న పోలీస్ ఆఫీసర్ యస్ కె నాగుల్ మీరా కు సెల్యూట్ చెప్పాల్సిందే.

# చింతకాని మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం




**మొదటి పేజీ తరువాయి**

వత్సవాయి మండలం కన్నెవీడు గ్రామానికి చెందిన కలిస సుజాత ఖమ్మం సాయి మారుతి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని అనంతరం ఇంటికి ఆటోలో తిరిగి వెళుతుండగా చింతకాని మండలం జగన్నాధపురం గ్రామం వద్ద ఖమ్మం– బోనకల్ ప్రధాన రహదారిపై విజయవాడ నుండి ఖమ్మం వెళుతున్న సఫారీ కారు అతివేగంగా ఆటోను ఢీకొట్టడంతో ఆటో రోడ్డుపై పల్టీ కొట్టి దూరంగా పడడంతో ఆటోలో ప్రయాణిస్తున్న కరిసే వెంకటరత్నం అక్కడికక్కడే మరణించింది. తీవ్ర గాయాలైన చెరుకుపల్లి హైమావతిని ఖమ్మం తరలిస్తుండగా మృతి చెందింది. మృతి చెందిన వారితోపాటు ఆటో డ్రైవర్ తో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న కరిసే సుజాతకు రెండు కాళ్లు విరగ్గా చావల శాంతమ్మకు కాలు చేయి విరిగింది చెరుకుపల్లి రాంబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానిక ఎస్సై నాగుల్ మీరా తన సిబ్బందితో సకాలం ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగుల్ మీరా తెలిపారు.

# జీవనాధారమైన జీవాలు మృత్యువాత



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** జీవనాధారమైన జీవాలు ఒకేసారి మృతి చెందడంతో యజమాని జోగి నాగేశ్వరరావు లబో దిబోమంటున్నాడు. గూడ్స్ రైలు ఢీ కొట్టిన ఘటనలో 20 గొర్రెలు మృత్యువాత చెందాయి. పెనుబల్లి మండలం పార్థసారథి పురం గ్రామ శివారులోని అండర్ రైల్వే బ్రిడ్జి సమీపంలో ఆదివారం రైలు పట్టా పై మేత మేస్తుండగా సత్తుపల్లి నుండి సింగరేణి బొగ్గు లోడుతో కొత్తగూడెం వైపు వెళ్తున్న గూడ్స్ రైలు ఢీ కొట్టింది. పార్థసారథి పురం గ్రామానికి చెందిన జోగి నాగేశ్వరరావు అలియాస్ మామయ్య కు చెందిన గొర్రెల మందలోని 20 గొర్రెలు(పోటెల్లు) మృతి చెందాయి. రైలు ఢీకొట్టడంతో గొర్రెల కళేబారాలు రైలు పట్టాలపై చెల్లాచెదురుగా పడిపోయాయి. బాధితుడు జోగి నాగేశ్వరరావు గొర్రె పిల్లలను కొని వాటిని మేపి తద్వారా వచ్చే ఆదాయంతో జీవనం సాగిస్తున్నాడు. తనకు తన కుటుంబానికి జీవనాధారమైన జీవాలను ఢీ కొట్టి తన ఆసరాను గూడ్స్ రైలు బలి తీసుకుందని ఆవేదన వ్యక్తం చేశాడు. గొర్రెలు అమ్మకం ద్వారా వచ్చే సొమ్ముతోనే కుటుంబ పోషణ జరుగుతుందని ఒక్కసారిగా 20 గొర్రెలు చనిపోయి సుమారు రూ. 3 లక్షలు నష్టం వాటిల్లిందని కన్నీటి పర్యంతమయ్యాడు. సింగరేణియాజమాన్యం, ప్రభుత్వం ఆదుకొని నష్ట పరిహారం చెల్లించాలని బాధితుడు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారి...జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ ) :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకారంగా గోదావరి పరివాహక ప్రాంతంలో వరద ప్రవాహం క్రమేపి పెరుగుతూ వస్తున్నదని ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల పట్టణం వద్ద ఆదివారం సాయంత్రం 06:51గం నీటి ప్రవాహం 43 అడుగుల స్థాయికి చేరుకోవడంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలకు వెళ్లాలని ఆయన సూచించారు.

# ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయబాబు కు శుభాకాంక్షలు తెలిపిన చింత నిప్పు కృష్ణ చైతన్య



**ఖమ్మం (సూర్య బ్యూరో):** తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా మువ్వా విజయబాబు హైదరాబాద్ లోని ఐ.డి.సి.కార్యాలయంలో భాధ్యతలు స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కలిసి మువ్వా విజయబాబు చింతనిప్పు కృష్ణ చైతన్య .శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కృష్ణ చైతన్య మిత్ర బృందం మువ్వా కి జ్ఞాపిక అందచేసి శు భాకాంక్షలు తెలియచేసారు.

# గాయపడిన విలేకరిని పరామర్శించిన ప్రెస్ క్లబ్ మెంబర్స్



**ముదిగొండ సూర్యమేజర్ న్యూస్:** ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడిన విలేకరి హుస్సేన్ మియా బాబాని ఆదివారం తన నివాసానికి వెళ్లి ప్రెస్ క్లబ్ మెంబర్స్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బిక్షం ( నీలగిరి వార్త), గౌరవ అధ్యక్షుడు వెంకట్ (V5), ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి ( ప్రజా జ్యోతి), ఉపాధ్యక్షుడు కటారి క్రాంతి కుమార్ ( సూర్య) ,కార్యదర్శి జి నరేష్ ( శనార్తి తెలంగాణ), కోశాధికారి గడ్డం వెంకటి ( జనం) సహాయ కార్యదర్శి, విసరి అంజయ్య,( టీ మీడియా),వర్కింగ్ ప్రెసిడెంట్ .సురేష్, ( నినాదం), ఆర్గనైజింగ్ సెక్రెటరీ.ఎన్. సైదులు, (తెలంగాణ వాణి) సభ్యులు. ఆర్ రమేష్ (నంబూరి టైమ్స్) అనిల్ ( జనం నేత్రం) తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని బరిలో బానోత్ ఉత్తేజ్

## విజయం ఖాయమంటున్న యూత్ నాయకులు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుని బరిలో ఖమ్మం నగరానికి చెందిన యూత్ నాయకుడు బానోత్ ఉత్తేజ్ పోటీలో నిలిచాడు. మూడు రోజుల క్రితమే "విత్ ఐవైసీ" యాప్ ద్వారా నామినేషన్ దాఖలు చేశాడు. యూత్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్న ఉత్తేజ్ కు తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులు, ఏళ్లుగా వారి కుటుంబం కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉండడం లాంటి అంశాలతో పాటు సేవా దృక్పథం కలిగిన ఉత్తేజ్ విజయం ఖాయమని జిల్లాలోని యూత్ నాయకులందరూ పేర్కొంటున్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో యూత్ నాయకులందరూ వారి అమూల్యమైన ఓటును తనకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఉత్తేజ్ కోరుతున్నాడు.

# నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

## పెద్ద వాగు ప్రాజెక్టు పరిధిలో ముంపు గ్రామాల సందర్శన

## నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఖమ్మం సూర్య బ్యూరో :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సోమవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెద్దవాగు ప్రాజెక్ట్ ను పరిశీలించి.. భారీ వర్షాలకు ఈ ప్రాజెక్టు పరిధిలో ముంపునకు గురైన లోతట్టు గ్రామాలను సందర్శిస్తారన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలో నూతన డ్రెయినేజీ నిర్మాణ పనులకు, బోదులబండ గ్రామం వద్ద రోడ్డు అభివృద్ధి పనులతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# కోనో కార్పస్ మొక్కలతో ఆరోగ్యానికి ముప్పు

## హాని కలిగించే మొక్కలను తొలగించండి

## ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే రాగమయి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** జీవ వైవిధ్యం, పర్యావరణానికి హాని, మానవుని ఆరోగ్యం పై ప్రభావం చూపే కోనో కార్పస్ మొక్కలను తొలగించాలని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆదేశించారు. కోనో కార్పస్ మొక్కలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని మానవుని ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని నిపుణులు నిపుణులు పేర్కొన్నారు. ముఖ్యంగా కోనో కార్పస్ చెట్ల పుప్పొడి శ్వాసకోశ వ్యాధులకు కారణం కాగలరని, కరోనా సోకిన వ్యక్తి ఎలా శ్వాసకోశా సమస్యలతో బాధపడతారో ఈ చెట్లు గాలి పీల్చడం ద్వారా అటువంటి సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో పర్యావరణం, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా సత్తుపల్లి శాసనసభ్యులు నట రాగమయి దయానంద్ ఫోనో కార్పస్ మొక్కలు తొలగించాలని మున్సిపాలిటీ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోనే కాకుండా నియోజకవర్గ పరిధిలోని మొక్కలను తొలగించి నర్సరీలు కూడా ఇలాంటి మొక్కలు పెంచవద్దని అటవీ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఎన్నికల హామీలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

## రుణమాఫీ పై ప్రొద్దుటూరు గ్రామంలో అంబరాన్నంటిన సంబరాలు

## సీఎం, డిప్యూటీ సీఎం,చిత్రపటానికి పాలాభిషేకం.





**చింతకాని సూర్య మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏకధాటిగా రెండు లక్షల రుణమాఫీ పథకాన్ని అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ గ్రామంలో శనివారం కాంగ్రెస్ నాయకులు రైతులు యువకులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అధికారం చేపట్టిన 8 నెలల్లో అమలు చేసిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రూపాయలు రుణమాఫీని విడుతల వారీగా ఇవ్వడంతో వడ్డీలకే సరిపోయాయని అన్నారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రుణమాఫీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నం బ్రహ్మాచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మారుమోగిన సాయి నామము

## పందిళ్ళపల్లిలో వైభవంగా గురు పౌర్ణమి పూజలు



**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి బస్టాండ్ సెంటర్ శివాలయం ప్రాంగణంలో ఉన్న సాయిబాబా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వేకువ జామున భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి ఆలయానికి చేరుకొని సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి రామకృష్ణ శర్మ వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజాక్రతులు కొనసాగాయి. ఆలయ ప్రాంగణంలో గ్రామంలోని మహిళల సాయిబాబా వ్రత కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పందిళ్ళపల్లి గ్రామ ప్రజలు భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సాయి బాబా నామస్మరంతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో వేయికి పైగా భక్తులు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గ్రామంలో సాయిబాబా పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. కోలాటం నృత్యాలు, సాయిబాబా గీతాలాపనతో పల్లకి సేవ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని స్వామివారి పల్లకి సేవ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలి రావడంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బాబా భక్తులు కొండ్రెడ్డి రాములమ్మ, దేవరపల్లి రాధిక, ఇనుకుళ్ళ ఉషశ్రీ, పొనకాల పద్మ, కిలారు నిర్మల, తాళ్లూరి లావణ్య, దేవరపల్లి మాధవి, బత్తిని అరుణ, దేవరపల్లి తిరుపతమ్మ, దేవరపల్లి శాలిని, గుడిమల్ల లక్ష్మి, కిలారు సుధ, గ్రామ పెద్దలు, ప్రజలు, సాయిబాబా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ముప్వాను అభినందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ ఇరిగేషన్ ప్రాజెక్టు చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఖమ్మం జిల్లాకు చెందిన మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబును ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు అభినందించారు. హైదరాబాదులో జరిగిన ప్రత్యేక అభినందన కార్యక్రమంలో పాల్గొనడానికి కామేపల్లి మండలం నుండి దాదాపు వందమందికి పైగా పార్టీ నాయకులు కార్యకర్తలు వాహనాలలో వెళ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు మాట్లాడుతూ డిసిసిబి చైర్మన్ గా బ్యాంకు అభివృద్ధికి ఎంతో సేవలు చేశారని, గత సార్వత్రిక ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జిగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేశారని, ఏ పార్టీ లో వున్నా క్రమశిక్షణ గల కార్యకర్త లా పని చేసేవారని, కొనియాడారు. మువ్వా విజయబాబు కు చైర్మన్ పదవి రావడానికి సహకరించి, బాధ్యతలు అప్పగించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారికి, పంచాయతీ రాజ్ శాఖమాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి మరియు రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో , జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, షేక్ ఫతే మహమ్మద్, పులిగండ్ల మాధవరావు, తోటకూరి శివయ్య,కొమ్మి నేపల్లి మాజీ సర్పంచ్ బానోతు నరసింహా నాయక్, మేకపోతుల మహేష్, చల్లా రామకృష్ణ బండి ఉపేందర్, బద్దల శేఖర్, బండి లక్ష్మీ నర్సు, జలగం శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# బోనం ఎత్తిన ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్





**వైరా.సూర్యమేజర్ న్యూస్ :** వైరా మున్సిపాలిటీ పరిధిలో నాలుగవ వార్డులోఆదివారము అంగరంగ వైభవంగా బోనాలు జాతర హాజరై బోనాలు ఎత్తిన శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. ద్వారకా నగర్ శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బోనాలలో ఈరోజు నేను పాల్గొనటం చాలా ఆనందంగా ఉందిఅని బోనాలు అందరికీ ఆయురారోగ్యాలు అందించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శీల వెంకట నర్సిరెడ్డి, పొదిల హరినాథ్, కట్ల రంగారావు, బోళ్ళ గంగారావు, కొప్పురావూరి శభరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బీసీ సెల్ అధ్యక్షులు చప్పుడు వెంకటేశ్వరరావు, మూడుమంతల గంగరాజు, వాడపల్లి రామారావు, దొంతెబోయిన కిషోర్. ధర్నా రాజశేఖర్, మిట్టపల్లి నాగి, పదిమల పుష్పలత, తోటకూర గోపి, కట్ల సంతోష్, తుళ్లూరు శరత్, ధరావత్ శంకర్ నాయక్, షేక్ ఘున్ను, తేజావత్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు నోట్ బుక్స్,బ్యాగులు పంపిణీ

**వైరా టౌన్ (సూర్య న్యూస్) :** గ్రేస్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో స్థానిక మండల పరిధిలో గల పాలడుగు గ్రామం లోని జి.యస్.యస్ డే కేర్ సెంటర్ నందు 80 మంది నిరు పేద విద్యార్థులకు ఆదివారం మండల విద్యాశాఖ అధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు చేతులమీదుగా బ్యాగులు నోటు పుస్తకాలు, పలకలు, గిఫ్ట్ ప్యాకెట్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ సదర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు అందరూ బాగా చదువుకొని పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలని కోరారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. అనంతరం ఇలాంటి కార్యక్రమం లో పాల్గొనడం ఆనందం గా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది జాన్,డే కేర్ సెంటర్ ఇంచార్జ్ మోదుగు వినోద్ కుమార్, టీచర్లు నవీన్,మహబూబీ, ఆయా మణి,గ్రామస్తులు పలువురు పాల్గున్నారు.





# అత్యంత భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు..



మధిర దివ్యసాయిబాబా ఆలయంలో భక్తుల రద్దీ

**మధిర, సూర్య మేజర్ న్యూస్:** గురువుకు సమాజంలో అత్యత్తమ స్థానం ఇవ్వడం సంప్రదాయంలో భాగంగా వస్తున్నది. గురువును బ్రహ్మ, విష్ణు, మహేశ్వరునిగా పూజించడమనేది ఆనవాయితీ. అజ్ఞానం అనే అంధకారాన్ని పోగొట్టి విజ్ఞాన జ్యోతులు వెలిగించే వ్యక్తే గురువు. విద్యాబుద్ధులు నేర్పి వికాసం వైపు నడింపే మహోన్నత వ్యక్తి గురువు. ఆషాఢమాసంలో వచ్చే పౌర్ణమిని గురుపౌర్ణమిగా నిర్వహించడం ఆచారం. వేదాలు రచించిన వ్యాసుడు జన్మించిన రోజుగా ప్రజల నమ్మకం. జగతిని జాగృతపరిచిన గురుదేవులను నేడు పూజించడం ఆనవాయితీ. ఈ ఆనవాయితీని ప్రతి సంవత్సరం ఆచరిస్తూ మధిర పట్టణంలో దివ్య సాయి మందిరములో మందిర నిర్వాహకులు పబ్బతి రవికుమార్ ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. సాయిబాబా ఆలయం భక్తులతో కిటకిటలాడింది తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి పెద్దసంఖ్యలో వచ్చి సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుపౌర్ణమిని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు మధిర పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గురువారం నుండి శనివారం వరకు ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తు ఒక్కసారిగా ఆదివారం గురు పౌర్ణమి రోజున వర్షం ఆగిపోవడాన్ని భక్తులందరూ ఆ సాయి బాబా కృపగా భావించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీకి సహాయంగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు రంగా హనుమంతరావు, రంగశెట్టి కోటేశ్వరావు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొండితోక జయకర్, టిఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షులు పల్లపోతు వెంకటేశ్వరావు (కనుమూరు), మున్సిపాలిటీ 17 అవార్డు కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ షిరిడి సాయి రామధ్యాన మందిరంలో గురుపౌర్ణమి పూజలు





గురుపౌర్ణమి సందర్భంగా మహా అన్నదానం

**కల్లూరు, సూర్య మేజర్ న్యూస్(జులై21):** కల్లూరు పట్టణ పరిధిలోని శ్రీ షిరిడి సాయి రామధ్యాన మందిరం నందు ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా విశేష పూజలు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఐదు గంటలకు ఉదయ హారతితో ప్రారంభమైన కార్యక్రమాలు పంచామృతాభిషేకములు, చందనాభిషేకం, పుష్పాభిషేకాలతో పాటు అష్టోత్తర శతనామ పూజలు ఆలయ పూజారి ఎలమంచిలి మధుసూదన శర్మ నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షు కార్యదర్శులు ఎన్ సి హెచ్ శేషాచార్యులు, కొప్పరపు బలరామ్, గుగులోతు బావాజీ, గార్లపాటి శ్రీనివాసరావు, బొగ్గరపు మురళి, సొంటి రాంబాబు, చిత్తలూరు నరేష్, పసుమర్తి శ్రీనివాసరావు, చారు గుండ్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సద్గురు సాయినాధుని దర్శనం

రాజ సాయి మందిరంలో వైభోగవేతంగా గురు పౌర్ణమి వేడుకలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** గురు బ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వరః గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువే నమః...గురు పౌర్ణమి సందర్భంగా పెనుబల్లి మండలంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వియ్యం బంజర్, ఎడ్ల బంజర గ్రామాలలోని సద్గురు సాయినాథ్ మందిరాలలో గురుపూజ ఉత్సవాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వియం బంజర్ శ్రీ రాజ సాయి మందిరంలో ఆలయ చైర్మన్ జన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సద్గురు సాయినాధునికి ఉదయం కాకడ హారతి మొదలు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి నాధుడు ప్రత్యేక పుష్పాలంకరణతో దేదీప్యమానంగా వెలుగుందుతూ భక్తులకు దర్శనమిచ్చాడు. గురు పౌర్ణమి పురస్కరించుకొని భక్తులు ఉదయం నుండి సాయిబాబా మందిరానికి చేరుకుని సాయి మందిర అర్చకులు మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించారు. సద్గురు సాయినాథ్ సన్నిధిలో సాయి చాలీసా, సాయి సత్సంగం, సాయిబాబా గీతాలు ఆలపించి సాయి భజనలు చేశారు. ఓం సాయి శ్రీ సాయి నామస్మరణతో మారుమోగిపోయాయి. మధ్యాహ్నం హారతి అనంతరం మహా అన్నదాన ప్రసాదాన్ని ప్రారంభించారు. పుంచిపర్తికి చెందిన కుక్క పల్లి రామకృష్ణ, శ్రీ లక్ష్మీ దంపతుల కుమార్తె దివ్య, అల్లుడు శివకృష్ణలు సుమారు రూ. 1లక్షలు విలువ కలిగిన సాయిబాబా సింహం ద్వారాన్ని సమర్పించి ప్రారంభించారు. రిటైడ్ ఎస్పి టి. జనార్దన్, శారద దంపతులు, రిటైడ్ ఎస్ ఐ ఆర్. వెంకటనారాయణ, ప్రతాప్ డైరీ అధినేత తలపు రెడ్డి ప్రతాప్ రెడ్డి, జర్సి డైరీ భాద్యులు అంజిరెడ్డి, మిట్టపల్లి నరేందర్, సాంబశివరావు, చిట్లూరి సత్యనారాయణ, చెక్క నారాయణ లు ఇతర భక్తులు నాధుని దర్శించి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.

# ముమ్వాకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే రాగమయి

## టిఐడీసీఎల్ చైర్మన్‌గా మువ్వా బాధ్యతలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబుని సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ అభినందించారు. ఆదివారం హైదరాబాద్ జూబ్లీ బంజారాహిల్స్‌లో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా పదవి బాధ్యతలను లంకపల్లి గ్రామానికి చెందిన మువ్వ విజయ్ బాబు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మువ్వ విజయబాబుని సన్మానించిన : జవ్వాజి

## రాష్ట్ర నీటిపారుదలశాఖ కార్పొరేషన్ నూతన చైర్మన్ మువ్వ విజయబాబుని సన్మానించిన జవ్వాజి ఆనందరావు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ సంస్థ కార్పొరేషన్ నూతన చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మువ్వ విజయబాబుని మధిర నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలవ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దివ్యల కృష్ణయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు దోర్నాల వెంకట రవి తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రైన్ కోట్లు పంపిణీ






**మధిర, సూర్య మేజర్ న్యూస్:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రక్షణగా మధిర మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు మున్సిపాలిటీ చైర్ పర్సన్ మొండితో లత రైన్ కోట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ%ొ% పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న శ్రమ వెలకట్టలేనిదని కొనియాడారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశానుసారం అన్ని రకాల సేవలను మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బంది అందిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా మునిసిపల్ పారిశుధ్య సిబ్బందికే అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అహ్మద్ సఫి ఉల్లా , 8వార్డ్ కౌన్సిలర్ అప్పారావు , 11వ వార్డ్ కౌన్సిలర్ మాధురి, 14వ వార్డ్ కౌన్సిలర్ వంకాయపాటి నాగేశ్వరరావు, 17వ వార్డ్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరావు, హెల్త్ ఇంచార్జ్ రేవతి, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద చెరువు వరద ఉధృతిని పరిశీలిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు





కల్లూరు ,సూర్య మేజర్ న్యూస్(జులై21): మండల పరిధిలో గత వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు కల్లూరు పెద్ద చెరువు అలుగు పడి ఉధృతంగా ప్రవహించడంతో ఆదివారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ద చెరువు అలుగు వద్దకు వెళ్లి ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ అధికారులతో పాటు కాంగ్రెస్ యూత్ నాయకులు కూడా ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు యాసా శ్రీకాంత్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ బాజీ, మేకల సాంబశివరావు(కాంగ్రెస్ సాంబ), బొల్లం ఉపేందర్ గౌడ్, షేక్ రహమత్ పాషా, గుమ్మడిదల ప్రవీణ్ కుమార్, షేక్ బాజీ, కాంగ్రెస్ నాయకులు తరితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు గింజల నరసింహారెడ్డి**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :** నేడు కామేపల్లి మండల కేంద్రంలో రైతు వేదిక నందు ఉదయం 10:00 గంటలకు మన ప్రియతమ గౌరవ ఎమ్మెల్యే శ్రీ కోరం కనకయ్య గారి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం కలదు కావున అన్ని గ్రామాల లబ్ధిదారులు కాంగ్రెస్ నాయకులు తప్పకుండా ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు

# గుండపనేని పరాకుంశరావు సేవలు మరవలేనవి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండపనేని పరాంకుశరావు సేవలు మరవలేనివి అని పలువురు కొనియాడారు. నేలకొండపల్లి మండలం లోని బైరవునిపల్లి లో పరాంకుశరావు ప్రధమ వర్ధంతి సందర్భంగా కుమారులు గుండపనేని రాంచంద్రరావు,లక్ష్మణరావు లు ఏర్పాటు చేసిన విగ్రహాం ను ఆదివారం ఆవిష్కరించారు.విగ్రహాం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు... రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవలు అందించారని అన్నారు. గ్రామాభివృద్ధి కి పాటుపడ్డారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిని నిర్మాత లక్ష్మణ్,వివిధ పార్టీ నాయకులు చెరువు స్వర్ణ. కనకబండి సీతారాములు, గోళ్ల శ్రీనివాసరావు,గోపి ఉపేందర్,కనకబండి రమేష్,పోలంపల్లి నాగేశ్వరరావు, మల్లేబోయిన ఉపేందర్, గండు సైదులు,నూక పెద్ద నాగయ్య,బెజవాడ నాగేశ్వరరావు,పోలంపల్లి వెంకటపిచ్చయ్య,పెదపాక సెదులు తదితరులు పాల్గొన్నారు.

# పువ్వాడను కలిసిన సిపిఐ నాయకులు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావును బోనకల్ మండల సిపిఐ నాయకులు మర్యాదపూర్వకంగా ఖమ్మం లోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో ఆదివారం కలిశారు. పువ్వాడను కలిసిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి ఆకెన పవన్, మండల నాయకులు వంగాల కృష్ణ, బోళ్ళ ప్రసాద రావు, మరీదు నాగేశ్వరరావు తదితరులున్నారు.

# బోనకల్‌లో వైభవంగా 'గురు పౌర్ణమి' వేడుకలు





**ఆలయానికి పోటెత్తిన భక్తజనం**

**భక్తులకు మహా అన్నదానం**

**భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వాహక కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు**

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్ ):** గురు పౌర్ణమి సందర్భంగా ఆదివారం బోనకల్ లోని స్థానిక సాయిబాబా ఆలయంలో వేడుకలు ఆలయ నిర్వహక కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారుజామునే పుణ్య స్నానాలు ఆచరించి బాబా దర్శనం కోసం వేకు జాము నుంచే ఆలయ ప్రాంగణంలో బారులు తీరారు. ఆలయ కమిటీ వివిధ పుష్పాలతో బాబా వారి దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఫణి శర్మ వేకువజామునే కాగడ హారతి తో పూజలుమొదలై శ్రీ గణపతి, దత్తాత్రేయ సహిత బాబాకు పంచామృతాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు కుటుంబ సమేతంగా బాబా వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో వేడుకలు జరుపుకున్నారు. మహిళా భక్త బృందం పాడిన గీతాలు భక్త జనంలో ఆధ్యాత్మికభావాన్ని పెంపొందించాయి. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి బాబా సేవలో పునీతులయ్యారు. ఆలయ ప్రాంగణమంతా సాయి నామస్మరణతో మార్మోగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వర్షాల కారణంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి బాబా వారి ఆశీస్సులను పొందారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా స్థానిక ఎస్సై కడగండ్ల మధుబాబు ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సూర్యదేవర మోహన్ రావు, సభ్యులు గుండపనేని సుధాకర్ రావు, పోటు వెంకటేశ్వర్లు, తాళ్లూరు జనార్ధన్ రావు, నందమూరి సత్యనారాయణ, కరివేద పిచ్చయ్య, చల్లగుండ్ల శ్రీనివాసరావు, చింతనిప్పు వెంకటేశ్వరావు, అనుమోలు వెంకటేష్, చావా భద్రయ్య, ఎలగందుల కృష్ణ, పర్సనబోయిన వెంకటి, కలవల బాబు, రంగా జనార్దన్, భక్త బృంద కమిటీ నిర్వాహకురాలు వేమా లలిత, తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన తీజ్ సంబరాలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండలం లోని మంగాపురం చిన్న తండా లో ఆదివారం తీజ్ సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బంజారా,లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగ సందర్భంగా అంబరాన్ని అంటేలా సంబురాలు చేశారు.మేళతాళాలతో, డప్పు,వాయిద్యాలతో వేడుకగా చేశారు.తొమ్మిది రోజుల పాటు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ముగింపు సందర్భంగా నృత్యాలు చేస్తూ సందడి చేశారు.మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ సంస్థ డీఈఈ కోటేశ్వరరావు,గిరిజన సంఘం ప్రతినిధులు పాల్తీయ రాజా,తేజావత్ కోటేశ్వరరావు.శివాజీ, రాంబాబు,వసంత్,రాము తదితరులు పాల్గొన్నారు.



# వీరభద్రచారికి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం

**టిబెటన్ డిప్యూటీ స్పీకర్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ**

**న్యూఢిల్లీలో అట్టహాసంగా అవార్డు స్వీకరణోత్సవం**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) :** ఆయుర్వేదంలో విశిష్ట సేవలు అందించినందుకుగాను ఖమ్మంజిల్లాకు చెందిన రామడుగు వీరభద్రచారికి ఐకానిక్ పీస్ ఆవార్డు కౌన్సిల్ న్యూఢిల్లీ వారిచే అత్యంత ప్రాచుర్యం పొందిన ఐకానిక్ పీస్ గౌరవ డాక్టరేట్ ఆవార్డును టిబెటన్ పార్లమెంట్ డిప్యూటీ స్పీకర్ ఆచార్య యేషి ఫుంట్సోక్ చేతుల మీదుగా వీరభద్ర చారి అందుకున్నారు. శనివారం రాత్రి న్యూఢిల్లీలోని రఫీ మార్గ్ కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా రఫీ మార్గ్ లో జరిగిన వేడుకల్లో ఈ అవార్డును ప్రధానం చేశారు. ఖమ్మంలోని వీడియోస్ కాలనీకి చెందిన రామడుగు వీరభద్రచారి ఆయుర్వేద వైద్యునిగా నిరుపేద, మద్యతరగతి వర్గాలకు దాదాపు 430 మందికి సురక్షిత కాన్పుల వైద్య సేవలు అందించినందుకు గాను ఆయనకు ఈ ఆవార్డు దక్కింది. ఐకానిక్ పీస్ ఆవార్డు కౌన్సిల్ వారిచే వీరభద్రచారి 1984లో గ్రామ అధికారి పట్వారి జాను, 2000 సంవత్సరంలో రెవిన్యూ గ్రామ పరిపాలన అధికారిగాను, గ్రామ అభివృద్ధి అధికారిగాను, 2017లో రిజర్వ్ పంచాయితి అధికారిగాను వివిధ హెూదాలలో ఆయన విధులు నిర్వహించారు. 2015లో ఆయన పదవి విరమణ పొందారు. ఆలోపతి వైద్యం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పేదలకు వంశపారపర్యంగా వైద్ సేవలనుకొనసాగిస్తూ ఉండేవారు. ఆయన చేసిన సేవలకుగాను గతంలో సంగం అకాడమీ వారిచే నేషనల్ యూనివర్శిటి ఆవార్డు, ది టార్గెట్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారిచే రవీంద్రనాథ్ ఠాగుర్, ప్రైడ్ అవార్డు 2024, విశ్వకర్మ నాలెడ్జి సెంటర్ వారిచే విశ్వకర్మ లెజెండరీ ఆవార్డు, హాస్యం ఆర్టిస్ట్ యూనియన్ వారికి గౌరవ డాక్టరేట్ ఆవార్డులను పొందారు. రామభద్ర ఆయుర్వేద మూలిక యోగ పీఠం ఖమ్మం వారిచే ప్రతి ఆయుర్వేద ఇమ్యూనికేషన్ స్వర్ణబిందు ప్రాశన ఉచిత చుక్కల మందును అందిస్తూ వస్తున్నారు.గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రస్తుతం ఆయన న్యూఢిల్లీలో జరిగిన వేడుకల్లో అట్టహాసంగా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి విజయ్ సంప్లా, రాజ్యసభ సభ్యులు నరేష్ బన్సల్, ఐపీఎస్ అధికారి సచిన్ గుప్తా, నేపాల్ రాష్ట్ర పునర్ స్థాపన మంచ్ బిష్ణు ప్రసాద్ బర్శల్, అంతర్జాతీయ సింగర్ బ్రహ్మ పాల్, ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ చైర్ పర్సన్ సుస్మిత పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి పొంగులేటి పర్యటన విజయవంతం చేయండి

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు కుక్కల హనుమంతరావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సోమవారం రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు కుక్కల హనుమంతరావు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో నూతన డ్రైనేజీ నిర్మాణ పనులకు,బోదల బండ గ్రామం వద్ద రోడ్డు అభివృద్ధి పనులతో పాటు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. మంత్రి పొంగులేటి పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## చంద్రబాబును కలిసిన తాత సుధాకర్



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..తెలువుదేశం పార్టీ జాతీయాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా.చంద్రబాబునాయుడు ని ఆపార్టీ కొణిజర్ల మండలాధ్యక్షులు తాత. సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. మంగళగిరి నియోజకవర్గ పార్టీకార్యాలయం లో ఆదివారం నిర్వహించిన పార్టీ సమావేశం అనంతరం తాత. సుధాకర్ చంద్రబాబుని కలిసి పార్టీకి చేస్తున్న సేవను,పార్టీకి కట్టుబడి ఉన్న కార్యకర్తలు పార్టీ ఎదుర్కొంటున్న సమస్యలపై సవిధాన%శీ%గా వివరించారు. స్పందించిన చంద్రబాబు మండలంలో సాధారణ,క్రియాశీలక సభ్యత్వాలు ఎన్ని ఉన్నాయి,నాయకులు,కార్యకర్తలు ఎలా ఉన్నారు వివరాలు ఆడిగితెలుసుకొని ఎవ్వరు బయపడొద్దని,కష్టం వచ్చిన ప్రతికార్యకర్తకు అండగా ఉంటానని,స్వయంగా వచ్చి పనిచేపించుకోవాలని తాత. సుధాకర్ కి చంద్రబాబు సూచించారు. పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరుతూ ఈ సందర్భంగా సుధాకర్ ని అభినందించారు.

## హాస్టల్ లో మెనూ పెంచాలి..భూక్య



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..** హాస్టల్ లలో మౌలిక వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి ఏర్పాట్లు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు భూక్య.వీరభద్రం నాయక్ డిమాండ్ చేశారు.మండలంలో తనికెళ్ల ఎస్సి బాలుర వసతి గృహహాలను గ్రామపార్టీ కార్యదర్శి అన్నారపు వెంకటేశ్వర్లు తో కలిసి ఆదివారం ఆయన సందర్శించారు.విద్యార్థులకు అందించే మెనూ,వసతులను పరిశీలించారు. విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వీరభద్రం మాట్లాడుతూ అనవసరమైన వాటికి ప్రభుత్వాలు ఎన్నో ఖర్చు చేశారు కానీ దేశ భౌష్యత్ నిర్మాణంలో బాగస్వాములైయ్యే విద్యార్థుల బౌషత్ మాత్రం గాలికి వదిలేస్తుందని గత 10 సమత్సరాలు క్రితం నుండి వస్తున్న మెనునే ఇప్పటికి ఉపయోగిస్తున్నారని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

## కామ్రేడ్రాయల చంద్రశేఖర్ త్యాగం, కృషి అజరామరం :అర్జునరావు పిలుపు

**వైరా.సూర్యమేజర్ న్యూస్:**కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ 50 ఏళ్లు విప్లవోద్యమం లో ప్రజల కోసం ఎనలేని త్యాగం చేశారని, ఆయన నమ్మిన సిద్ధాంతం సోషలిజం సాధన కోసం కార్యకర్తలు, ప్రజలు పోరాడాలని సిపిఎంఎల్ మాస్ లైన్ వైరాడివిజన్ కార్యదర్శిఅర్జున్ రావు పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, ఎక్స్ ఆఫీషియో మెంబర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు అకాల మృతికి శనివారం చిత్ర పటానికి పుష్పగుచ్చాలుంచి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సంస్మరణ సభను పార్టీ బంక యోహాన్(యోహాన్ )అధ్యక్షతన జరిగింది. హాజరైన కార్యకర్తలు అమరుడు రాయల చంద్రశేఖర్ కు ఘనంగా నివాళులార్పించారు. ఈ సందర్భంగా, కె అర్జునరావు. మాట్లాడుతూ, కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ బాల్యం నుండే ఆయన పెదనాన్న రాయల వెంకటనారాయణ, తండ్రి.గోపాలకృష్ణయ్య, సోదరుడు రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న )బాటలో నడిచాడని, ఆనాటి నుండి నేటి వరకు 50 ఏళ్ల పాటు విప్లవొద్యమంలో కొనసాగడని తెలిపారు. 1972లో ఖమ్మంలో ఎస్సార్ అండ్ బీజేఎన్ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘం ఎన్నికలలో సహాయ కార్యదర్శిగా గెలిచి, పిడిఎస్యు లో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని ఆయన తెలిపారు. 1975లో ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడిపి, పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దళాలలో పనిచేస్తూ,పో డుభూముల కోసం పోరాటాలు చేశాడని ఆయన అన్నారు . పార్టీ ఇచ్చిన బాధ్యతల ప్రకారం ఖమ్మం,పాల్వంచ, మణుగూరు, ఇల్లందు, వరంగల్,



మహబూబాబాద్, పశ్చిమగోదావరి గుంటూరు,హైదరాబాద్ జిల్లాలలో బాధ్యతలు నిర్వహించాడని ఆయన తెలిపారు. ప్రజాపంథా పత్రిక నిర్వహణ బాధ్యతలు నిర్వహించడని, ఎన్నో ఎన్కౌంటర్లో నుండి తప్పించుకున్నాడని, ఎల్లన్న ఎన్కౌంటర్ సందర్భంగా కూడా ప్రజలకి ధైర్యం చెప్పి నిలబెట్టాడని, ముఖ్యంగా ఇల్లందు ప్రాంతంలో చెరగని ముద్ర వేశారని ఆయన తెలిపారు. కాచన పల్లి, ముస్మి ఎన్కౌంటర్లో ఐదుగురు అమరులు చనిపోయినప్పుడు ప్రజలను నిలబెట్టరని ఆయన చెప్పారు.కామ్రేడ్ చంద్రశేఖర్ అన్న నమ్మిన సిద్ధాంతం నూతన ప్రజాస్వామిక విప్లవం ఆశయాల కోసం ప్రజలు కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇఫ్ట్ వైరా డివిజన్ అధ్యక్షులు బండారు భద్రయ్య, పార్టీ మండలనాయకులు బంక యోహాన్, బంక బాబు, ప్రగశీల మహిళా సంఘం నాయకులు సాయమ్మ, రమణ, చంద్రకళ, పద్మ, మరియమ్మ, యశోద, సువార్త, ఏమీల తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన స్థానిక నాయకులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం పేదవాడి వైద్య సహాయానికి ప్రవేశపెట్టిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. పెనుబల్లి మండలం విఎం బంజర గ్రామానికి గుగులోతు తిరపతమ్మ మహిళకు సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేక తొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, పొన్నగంటి వాణిపతిరావు, వంగ నిరంజన్ గౌడ్ అందించారు. రామచంద్ర బంజర్ గ్రామంలోని లబ్ధిదారులు పంది శ్రావణికి సీఎంఆర్ఎఫ్ చెక్కును మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు అలుగోజు చిన్నస్వామి అందించారు. ఈ కార్యక్రమంలో తేజత్ బాజీ నాయక్, భూక్య కృష్ణ కాంత్, గుగులోతు నవీన్, రామచంద్రరావు బంజర్ గ్రామ నాయకులు అలుగోజు రామ నర్సారావు, బలుసు పాటి రాంబాబు, గుగులోతు ప్రసాద్, సానిక బీరప్ప, కాకాటిని నాగేశ్వరావు, బన్నీ నా రాంబాబు, పంది రాము, బన్నీ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి లబ్ధిదారికి అందించడంలో సహకరించిన సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ కి ఈ సందర్భంగా వారు ప్రత్యేక





ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా మండలంలో గురుపౌర్ణమి వేడుకలు



**ఎర్రుపాలెం,సూర్యమేజర్ న్యూస్:** మండల పరిధిలోని భీమవరం, తక్కెళ్ళపాడు, ఎర్రుపాలెం సాయిబాబా మందిరం లో గురు పౌర్ణమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న( చిన్న షిరిడి) సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి కాగడ హారతి, పంచామృతంతో, అభిషేకాలు నిర్వహించి,స్వామివారిని ప్రత్యేకంగా అలంకారము చేసి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు మాట్లాడుతూ వేద వ్యాసమహర్షి జన్మదినం గుర్తుగా పూర్ణమి అంటారని, సృష్టికి ఆధారమైన వేదాలను నాలుగు భాగాలుగా సులభతరం చేసి అందించినందుకు వేద మహర్షి వేద వ్యాసుడు అని పిలవబడతారని తెలిపారు. వ్యాస మహర్షి శ్రీ మహాభారతం భాగవతం అష్టాదశ(18) పురాణాలు రచించారని ముఖ్యంగా హిందువులందరూ గ్రహించవలసింది వ్యాసమహర్షి సప్త చిరంజీవులు ఒకరిని విరి అవతారానికి మరణం లేదని వ్యాస పూర్ణమి పర్వదినాన జగద్గురువులు చాతుర్మాస్య వ్రతం ప్రారంభం వేద వ్యాసుని పూజతోనే ప్రారంభిస్తారని తెలిపారు. ఇప్పటికీ,ఎప్పటికీ సృష్టిలో జీవించి ఉండే శ్రీ వ్యాసమహర్షిని గురు పూర్ణమి రోజున అందరూ స్మరించాలని పూజించాలని వీరిని ఆరాధించాలని అంతేకానీ మన ధర్మానికి సంబంధం లేని గురువులుగా భావించకూడదని ఈ సత్యాన్ని ప్రతి ఒక్కరు పిల్లలకు తెలియజేయాలని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదని వితరణ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు,వివిధ గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఉద్యమాల ముద్దుబిడ్డ కామ్రేడ్ రాయల చంద్రశేఖర్



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ తాత మధుసూదన్ సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో, దేశంలో జరుగుతున్న రాజ్య హింసకు వ్యతిరేకంగా సవాలు విసిరి ఎదురు నిలిచిన ఉద్యమాల ముద్దుబిడ్డ కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అని ఎమ్మెల్సీ తాత మధుసూదన్ సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు ఆదివారం పిండిప్రోలు గ్రామంలో రాయల చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను చంద్రశేఖర్ సతీమణి రాయల విమల రాయల పావెల్ ఓదార్చి మనోధైర్యంగా ఉండాలని ధైర్యం కల్పించారు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు తాత రవీందర్ దొండేటి అశ్విని కుమార్ టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పరికపల్లి చంద్రశేఖర్ పసలాది ముత్తయ్య రేపాకుల రవి ఎంపీటీసీ పులిగుజ్జు వెంకటేశ్వర్లు చామకూరి కిరణ్ చామకూరి వెంకట్ చామకూరి శరత్ తదితరులు పాల్గొన్నారు

## రిటైర్డ్ వీఆర్వో కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మల యుగంధర్



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ వీఆర్వో ఊటుకూరు సుబ్బారావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ నారాయణపురం లోని మృతుడు ఊటుకూరి సుబ్బారావు ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. సుబ్బారావు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్యదేవర సుధాకర్, బత్తినేని తిరుపతయ్య, నర్సింశెట్టి నరేష్ తదితరులు వున్నారు.

# వానకాలం.. జర పైలం

### విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బి రవికుమార్



- వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ స్తంభాలను తాకరాదు.
- నీటిలో పడిన విద్యుత్ వైర్ల జోలికి వెళ్లకూడదు.
- తడి చేతులతో, తడి బట్టలతో విద్యుత్ పరికరాలు ముట్టకోకూడదు.
- మరమ్మతులు చేయవద్దు.
- పిల్లలకు అందే ఎత్తులో స్విచ్ బోర్డులు ఉంచరాదు.
- స్తంభం, ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర మూత్ర విసర్జన చేయరాదు.



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** అసలే వర్షాకాలం.. ఇంటా.. బయటా.. విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశలెక్కువ. గాలివానకు స్తంభాలు పడిపోయి.. విద్యుత్ తీగలు తెగిపడి.. ఎక్కడ ఎలాంటి ముప్పు పొంచి ఉంటుందో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలో రైతులు, ప్రజలు కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే వాటి బారి నుంచి తప్పించుకోవచ్చని తిరుమలాయపాలెం ,విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బి రవికుమార్, వాడకం-తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన వివరించారు.

### ప్రమాదాలు. ఇలా

వానకాలంలో ఈదురుగాలులతో విద్యుత్ తీగలు తెగిపోవడం, స్తంభాలు విరిగిపోయి కరెంటు సరఫరా అవుతుండడంతో పశు వులతో పాటు ప్రజలు ప్రమాదాల బారిన పడుతుంటారు. రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లినప్పుడు సరైన వైరింగ్ లేక.. డిస్ట్రిబ్యూషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అనుమతి లేకుండా ఫ్యూజులు మార్చే సందర్భంలో పలువురు షాక్‌తో చనిపోతుంటారు.

### సొంత మరమ్మతులు వద్దు..

చాలా మంది రైతులు కరెంట్ సమస్యలు వస్తే విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా ఏమవుతుందిలే అన్న ధోరణిలో సొంతంగా మరమ్మతులు చేస్తుంటారు. అది సరికాదు. కరెంట్ స్టార్టర్లకు కచ్చితంగా తలుపులు అమర్చుకోవాలి. మోటర్లపై మందపాటి ప్లాస్టిక్ కవర్‌ను కప్పి ఉంచాలి. లేదంటే వర్షానికి తడిసి ఒక ఫేస్ తీగ కాలితే మోటర్ మొత్తానికి విద్యుత్ సరఫరా అవుతుంది. దానిని తాకగానే షాక్ కొడుతుంది.

### రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

విద్యుత్ స్తంభం నుంచి వ్యవసాయ మోటరుకు మధ్య ఎక్కువ దూరం ఉండకుండా చూసుకోవాలి. ఎక్కువ దూరం ఉంటే గాలులు వీచినప్పుడు వాటి మధ్య ఉండే సర్వీస్ వైరు వదులై మోటరుపై ప్రభావం చూపుతుంది. విద్యుత్ స్తంభం నుంచి మోటరుకు కరెంటు నేరుగా సరఫరా కాకుండా మధ్యలో ఫ్యూజ్ బ్యాక్, స్టార్టర్ తప్పనిసరి ఉండేలా చర్యలు తీసుకోవాలి. విద్యుత్ సరఫరాలో లో ఓల్టేజీని దృష్టిలో ఉంచుకొని సరైన ఫ్యూజు వేయాలి. మోటరు వద్ద ఫ్యూజులు, ఇండికేటర్ బల్బులు, స్టార్టర్‌ను ఒక చెక్కపై బిగించుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇనుపడబ్బాపై బిగించకూడదు. విద్యుత్ సరఫరాలో లోపం ఉంటే మెకానిక్‌తో మరమ్మతులు చేయించుకోవాలి. పరిజ్ఞానం లేకుండా సొంతంగా మోటరును ముట్టుకోవద్దు. వర్షాలకు తెగిపడిన కరెంటు తీగలు, విరిగిన విద్యుత్ స్తంభాలకు విద్యుత్ సరఫరా అయితే వెంటనే అధికారులకు తెలియజేసి సరఫరా నిలిపివేసేలా చూడాలి.

### అప్రమత్తంగా ఉండాలి

వానకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. విద్యుత్ వైర్లు తెగిపడినా, నేలవాలినా సొంతంగా రిపేర్లు చేయరాదు. వెంటనే విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారాన్ని ఇవ్వాలి. లేదంటే విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫోన్ చేయాలి. వ్యవసాయ బోర్లకు ఏదైనా పాత సర్వీస్ వైరు ఉంటే వాటిని మార్చుకోవాలి. రైతులు మోటర్ల వద్దకు వెళ్లినప్పుడు అప్రమత్తంగా ఉండాలి. వ్యవసాయ కనెక్షన్లకు నాణ్యమైన కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. పొలాల్లో ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

**తిరుమలాయపాలెం ,విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బి రవికుమార్**

## కొత్తగా పాస్ బుక్ పొందిన రైతులందరూ రైతుబిమాకు దరఖాస్తు చేసుకోవాలి....

### మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి.....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్... :** కూసుమంచి మండలంలో జూన్ 28 ,2024 నాటికి కొత్తగా పాస్ బుక్ పొందిన 679 మంది రైతులలో 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న రైతులు అనగా 14.8.1965 నుండి 14 .8.2006 మధ్య జన్మించిన రైతులందరూ రైతు బీమా పథకానికి అర్హులు అని మండల వ్యవసాయ శాఖ అధికారి వాణి తెలిపారు . రైతు బీమా పథకానికి దరఖాస్తు సమర్పించడానికి జతపరచవలసినవి దరఖాస్తు ఫారం, భూమి పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ నామిని ఆధార్ కార్డు జిరాక్స్ సమర్పించాలి అని తెలిపారు. దరఖాస్తు సమర్పించడానికి ఆఖరి తేదీ ఆగస్టు 5, 2024 . గతంలో రైతు బీమాకు దరఖాస్తు చేసుకున్న రైతులు తమ వివరాలలో పొరపాట్లు లేదా మార్పులు (నామినీ చనిపోయిన సందర్భాలు) ఉంటే సరి చేసుకోవడానికి ఆఖరి తేదీ జూలై 30, 2024. కావున రైతులందరూ సంబంధిత గడువులోగా వారి వారి క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద దరఖాస్తును రైతు స్వయంగా వచ్చి సమర్పించవలెను అని తెలిపారు. అర్హత వయసు కలిగి ఉండి గతంలో రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోని రైతుల నుండి కూడా దరఖాస్తు స్వీకరించబడును అని పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

### నిరుపేద కుటుంబానికి అండగా సినీ ఇండస్ట్రీ మల్లారపు ఉపేందర్



**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్ :** ముదిగొండ మండల పరిధిలోని షేక్ భాషా అనే వ్యక్తి షుగర్ ఎక్కువ అయ్యి అనారోగ్య సమస్య కారణంగా కుడి కాలి బొటనవేలు తీసేయడం జరిగింది.. అయితే అదే గ్రామానికి చెందిన మల్లారపు ఉపేందర్ (సినీ ఇండస్ట్రీ) ఈ విషయాన్ని తన మిత్రుల ద్వారా తెలుసుకొని తన వంతు సహాయంగా మొదట మొహరం పండుగ తరువాత రైస్ బ్యాగ్ ఇచ్చాడు. అక్కడితో ఆగకుండా సుమారు పది వేల రూపాయలు వెచ్చించి నిత్యావసరాల సరుకులు, రైస్, మెడిసిన్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్కే నాగుల్ మీరా, ఎస్కే బాబు, ఎస్కే అక్రమ్ తదితరులు ఉన్నారు.

# విస్తారంగా కురుస్తున్న వర్షాలు

## -భారీ వర్షాల హెచ్చరికతో అప్రమత్తమైన అధికారులు
## -ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కరకగూడెం సూర్యా (మేజర్ న్యూస్)-** మండలంలో అల్పపీడన ప్రభావంతో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇచ్చిన హెచ్చరికతో అధికారులు అప్రమత్తమయ్యారు పంచాయతీల్లో లోతట్టు ప్రాంతాలు పారిశుద్ధ్యం రోడ్లు బ్రిడ్జిలు తెగిపోయే ఘటనలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ప్రజలకు తగు సూచనలు చేస్తున్నారు విద్యుత్ అధికారులు సైతం విద్యుత్ స్తంభాలు తాకరాదని తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏ ఘటన జరిగినా తక్షణమే అధికారులకు తెలియజేయాలని వారు ప్రజలకు సూచిస్తున్నారు చెరువులు మొత్తం నుండి అలుగు మత్తడిని పోస్తుంది గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు మండలంలో అనేక ప్రాంతాల్లో వరద బీభత్సం సృష్టించాయి ఇప్పటికీ చెదురు ముదురు వర్షాలే పడ్డాయి కానీ భారీ వర్షాలు పడలేదు భారీ వర్షాలు కురిస్తే సిరిమల్ల బ్రిడ్జి ప్రమాదం పొంచి ఉండనే ఉంది అదే జరిగితే రెండు పంచాయతీల ప్రజలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి ఏ క్షణంలో ఎటువంటి వర్షాలతో ఏ స్థాయి వరదలు సంభవిస్తాయోనని ప్రజలు బిక్కుబిక్కుమని కాలం గడుపుతున్నారు.





## చైర్మన్ ముప్వా విజయ్ బాబు కు శుభాకాంక్షలు తెలిపిన యువ నాయకుడు గోపి శాస్త్రి..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )-** హైదరాబాదులో శని వారం తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థల చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ముప్వా విజయ్ బాబును మండల కాంగ్రెస్ యువజన నాయకుడు, స్నేహశీలి, చామర్తి గోపాలకృష్ణ శాస్త్రి (గోపి శాస్త్రీ ) కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఆయనతోపాటు మైనార్టీ నాయకుడు సయ్యద్ సర్దార్, చిన్న శెట్టి మధు తదితరులు ఉన్నారు.

## ముప్వాను కలిసి శుభాకాంక్షలు తెలిపిన అంకిరెడ్డి కృష్ణారెడ్డి





**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న ముప్వా విజయ బాబును అంకిరెడ్డి కృష్ణారెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం హైదరాబాదులో నిర్వహించిన పదవి బాధ్యత స్వీకరణ మహోత్సవ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, చైర్మన్ ముప్వ విజయ్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛనిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే హైదరాబాదులో ఉన్న పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డిని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరావును, కూడా కలిసి మండలంలో ఉన్న పలు సమస్యలను వాళ్ళ ఇరువురి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సురేష్, నాయకులు నెల్లూరు ప్రసాద్, నన్నక సంపత్, చలపతిరావు, నున్న వెంకటేశ్వరరావు, రాయల రమేష్, మండల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ముప్వాకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ...



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )-** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ ల చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించిన ముప్వా విజయ్ బాబుకు అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదివారం శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా చైర్మన్ ముప్వాను ఆత్మీయ ఆలింగనం చేసుకొని అభినందనలు తెలిపారు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల కాంగ్రెస్ నాయకులు చిన్న శెట్టి యుగంధర్,తదితరులు ఉన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జడ్పిటిసి పైడి ప్రత్యేక పూజలు.. బేసిన్లు, బకెట్లు,బహూకరణ...

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )-** మండల పరిధిలోని గొర్రెగుట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారి కల్యాణంలో పాల్గొన్న జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు అన్న సమారాధనకు అవసరమైనటువంటి బేషిన్లు, బకెట్లు, సామాగ్రిని ఆలయానికి బహూకరించారు ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## గుండెపోటుతో దళిత సంఘం నేత చీకుర్తి ప్రభాకర్ మృతి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** స్థానిక కాకతీయ నగర్ 9వ వార్డుకు చెందిన దళిత నాయకుడు, సుతారి మేస్త్రి అయిన చీకుర్తి ప్రభాకర్ మాదిగ ఆదివారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. ప్రభాకర్ పట్టణ ప్రజలకు సుపరిచితుడు కావడంతో ఆయన భౌతికకాయాన్ని అనేకమంది సందర్శించి వెళ్లారు. ప్రభాకర్ అకాల మృతికి టి ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు మేకల శ్యామ్ మాదిగ ప్రగడ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకుర్తి ప్రభాకర్ దళితులకు జరుగుతున్న అన్యాయంపై తమతో పాటు అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారనీ, ఆయన మరణం దళిత సంఘానికి తీరనిలోటు అని పేర్కొన్నారు.

## ముప్వను సత్కరించిన ఇల్లందు కాంగ్రెస్ ముఖ్య నేతలు





**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)-** ముప్వా విజయబాబు హైద రాబాదులో బంజా రా హిల్స్లో ఆది వారం తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ ఛైర్మెన్ గా ప్రమాణ స్వీకారం చేసి పదవి భాద్యతలు చేపట్టిన సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ ముఖ్య నేతలైన ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, పులిగండ్ల మాధవరావు, మేకల మల్లిబాబు యాదవ్, జనగాం కోటేశ్వరరావు,చిల్లా శ్రీనివాస్ లు హైదరాబాదులో ముప్వను కలిసి శుభాకాంక్షలు తెలిపి పూల బొకేను అందజేసి సత్కరించారు.కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ఇన్చార్జిగా ఉండి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ముప్వా విజయబాబు కోరం కనకయ్యను ఎమ్మెల్యేగా గెలిపించిన నేపథ్యంలో ముఖ్యపాత్ర వహించి అధిష్టానం మెప్పు పొందారు.గతంలో ఖమ్మం జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ గా బ్యాంకు అభివృద్ధితోపాటు రైతుల పట్ల అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి మంచిపేరుతొ గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# కార్మిక హక్కుల పరిరక్షణకు సంఘటిత పోరాటాలే శరణ్యం

**-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్**




**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్ )-** మండలంలో ఓం శక్తి ఫంక్షన్ హాల్లో ఆదివారం ఉదయం మేలాపురం సురేందర్ రెడ్డి, ఎడెల్లి శ్రీను, కోరం శ్రీలతల, అధ్యక్షతన జరిగిన, అశ్వాపురం మండల ఏఐటీయూసీ 13వ మహాసభలు జరిగాయి .ఈ మహాశభకు జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు . 1920 నుంచి నేటి వరకు భారతదేశ కార్మిక వర్గం కోసం అనేక సంక్షేమ చట్టాలను ఉద్యమాల ద్వారా సమరశీలంగా పోరాడి సాధించిన బలమైన సంఘం ఏఐటీయూసీ అని అన్నారు . ప్రభుత్వ రంగంలో ఉద్యోగాలు అందించి భద్రతతో కూడిన భరోసా ఇవ్వగా మోడీ బిజెపి పాలనలో ప్రభుత్వ రంగంలో గల అన్ని పరిశ్రమలను ప్రైవేటుకలను చేస్తూ ఆదాని, అంబానీలకు తెగనమ్ముతున్నారు. ప్రజలచే ప్రజల పన్నులచే అభివృద్ధి పరచుకున్న పబ్లిక్ సెక్టర్లను లేకుండా ప్రైవేటు పెత్తందారులకు కారు చవకగా రైల్వే, విమానం, చమురు, గ్యాస్, బొగ్గు సహజ వనరులు ఉక్కు రక్షణ రంగం బ్యాంకులు మరియు ఎల్ఐసి, లాంటి లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి వాటిని ఆదాని, అంబానీ కి, కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్న బిజెపి ప్రభుత్వం తీవ్రంగా మండిపడ్డారు, ఈ మహాసభలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు, కమటం వెంకటేశ్వరరావు, మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి, మున్నా లక్ష్మీ కుమారి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిలు, వెల్పుల మల్లికార్జున్, గద్దం వెంకటే శ్వర్లు, సిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి, అనంతనేని సురేష్, అంగన్వాడి టీచర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రెడ్డి అరుణ, నాయకులు జక్కుల రామచంద్రరావు, మల్లె మోహన్, సర్వ కృష్ణ, కొత్తపల్లి సీతారాములు, బాగోతపు సతీష్, ముద్దుశెట్టి నరసింహారావు, మోత్కూరు బాబురావు,అక్కినపల్లి నాగేంద్రబాబు, ఈనపల్లి పవన్ సాయి, లంకెల లింగరాజు, దావ రమేష్, చలికాని శ్రీను, దారావత్ రాంబాబు,చుంచు వివరాలు, దారపు శ్రీను, తిప్పారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తెల్ల మంగతాయారు, బుర్ర రజిత, రమణ, కళావతి, తదితరులు పాల్గొన్నారు.



## శివాలయంలో వైభవంగా చండీ హెూమం..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం పౌర్ణమిని పురస్కరించుకొని చండీ హెూమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఊటుకూరి సత్యనారాయణ శర్మ, సాయి శర్మ అమ్మవారికి మూల మంత్రాలు పారాయణం చేస్తూ వివిధ రకాల హెూమ ద్రవ్యాలు, ఆవు నెయ్యి, సమిధులను హెూమగుండంలో సమర్పించారు. హెూమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. రాజాపురం గ్రామస్తులు జబ్బురు రమేష్ శిరీష, యాతాలకుంట గ్రామస్తులు రాయల శ్రీకాంత్, దంపతుల హెూమం గుండంలో సమిధులను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ప్రతి నెల పౌర్ణమి నాడు చండీ హెూమం, మాస శివరాత్రి రోజు శివపార్వతుల కళ్యాణం, ప్రతి సోమవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన భక్తులు 9959108107 ఫోన్ నెంబర్ను సంప్రదించి వారి వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.

## వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మాజీ ఎమ్మెల్యే.హరిప్రియ

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్రంలో గత 5 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తెలిపారు. ఆదివారం టేకులపల్లి మండలంలోని దాసుతండాలో వారి నివాసంలో ఏర్పాటు చేసినసమావేశంలోబానోత్. హరిప్రియ నాయక్ మాట్లాడారు .ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, ముఖ్యంగా తడిచిన చేతులతో కరెంట్ స్విచ్ బోర్డులను ,కరెంట్ స్తంభాలనుతాకవద్దన్నారు.నియోజకవర్గ పరిధిలో ప్రజలకు వర్షప్రభావంతో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారయంత్రాంగానికి సూచించారు. రాబోయే రెండు మూడు రోజులు కూడ భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు బయటికి పోవద్దని విజ్ఞప్తి చేశారు.చిన్నపిల్లలు చెరువులు, కుంటలు, కాలువలు, వాగుల వైపు పోనివకుండా తల్లిదండ్రులు తాగు జాగ్రత్త వహించాలని కోరారు.వాగులు పొంగి పొర్లుతున్న చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని ,సెల్ఫీల పేరిట ప్రమాదం కొని తెచ్చుకోవద్దని ప్రజలను తెలిపారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాము నాయక్, కిషన్ నాయక్ ,రవికుమార్, వాసు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం అభినందనీయం

**- పండుగలు మతసామరస్యానికి ప్రతీక**

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**





**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** పేదలకు అన్నదానం చేపట్టడం అభినందనీయమని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గురుపౌర్ణమి సందర్భంగా లక్ష్మీదేవిపల్లి పాలకేంద్రం ఏరియాలోని సాయిబాబా ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం కూనంనేని ప్రారంభించి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పండుగలు మతసామరస్యానికి ప్రతీక అని, అన్ని కులాలు, మతాలు ఏకమై పేద ధనిక తారాధమ్యం లేకుండా ఉత్సాహంగా పండుగలు జరుగుపుకోవడం పూర్వీకులకాలం నుంచి ఆనవాయితీగా వస్తుందని, దీన్ని నేటితరం కొనసాగించడం శుభపరిణామమన్నారు. అన్నిపండుగలు కలిసిమెలిసి జరుపుకొని మతసామరస్యాన్ని చాటాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, నెరెళ్ల రమేష్, లగడపాటి రమేష్, నాలం పాండు, సాయి, చల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మువ్వా కి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్గా హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో ఉన్న రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఆదివారం మువ్వా విజయ్ బాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనను మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు వేరువేరుగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు పర్సా వెంకటేశ్వరావు, వేముల రమణ, సున్న బసవయ్య, దుబ్బాకుల రాము, మరకాల లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొత్తూరి వెంకటేశ్వరావు, పలువురు నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## కలెక్టర్ను కలిసిన సిపిఐ బృందం



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)-** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ నాయకత్వం ఆధ్వర్యంలో భద్రాచలం పర్యటనకు విచ్చేసినటువంటి జిల్లా కలెక్టర్ పట్టణ సిపిఐ బృందం కలిసి భద్రాచలంలో గత వారం రోజులుగా ఎడతెగకుండా కురుస్తున్నటువంటి వర్షాలకు భద్రాచలం డివిజన్ ప్రజలను వరద ముంపుకు గురికాకుండా అధికారులను అప్రమత్తంగా ఉంచాలని సిపిఐ బృందం జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగింది. అదేవిధంగా గత ప్రభుత్వంలో భద్రాచలం పట్టణంలో ముంపునకు గురి అయినటువంటి కాలనీలో ప్రజలకు పక్కా గృహాలను నిర్మించి ఇస్తామని ఇంతవరకు అవి అమలుకు నోచుకోలేదని నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా భద్రాచలం ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఈ ప్రకటనలను కోరారు. అదేవిధంగా భారీ వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా రెడ్ అలర్ట్ ప్రకటించిన ప్రభుత్వం మరియు అధికారులు వైద్య సిబ్బందిని ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని కోరారు. వరద నీరు భద్రాచలం పట్టణంలోకి రానేకుండా సూయిస్ లు లీక్ అవ్వకుండా ఇసుక బస్తాలతో అడ్డుకట్ట వేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో సిపిఐ పట్టణ నాయకులు సాధనపల్లి సతీష్, పితాని మనసే, చిట్టిపోతుల కృష్ణయ్య, కంభం మెట్టు శ్రీనివాస్, కొక్కిరేణి అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.

# విపత్కర సమయాల్లో డయల్ 100



**- అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకి రావద్దు**

**-సెల్ఫీల కోసం అధికంగా ప్రవహించే వాగుల వద్దకు వెళ్లొద్దు**

**- ఎస్పీ రోహిత్ రాజు**

**భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )-** జిల్లాలో భారీ వర్షాల కారణంగా వాగులు,వంకలు,నదుల వద్ద ప్రవాహం అధికంగా ఉందని,ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.జలాశయాలు,చెరువులు,వాగుల వద్దకు సెల్ఫీలు దిగడానికి, చేపలు పట్టడానికి ఎవరు వెళ్ళకూడదని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.వరద నీటితో ప్రమాదకరంగా మారిన రోడ్లను దాటడానికి ప్రయత్నించి ప్రమాదాల బారిన పడవద్దు అని సూచించారు.సరదాల కోసం పిల్లలు,యువకులు ఫోటోల కోసం,ఈతలు కొట్టడానికి వెళ్ళకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.విపత్కర సమయాల్లో డయల్ 100కు ఫోన్ చేసి తక్షణమే పోలీసువారి సహాయం పొందాలని తెలియజేసారు. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా భద్రాచలం వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తుందని,లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.పోలీసు వారు చేపట్టే చర్యలకు జిల్లా ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.





# భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం

**-ఎగువ ప్రాంతాల నుండి గోదావరికి భారీగా వరద ఉధృత..**

**- లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు..**

**-భద్రాచలం వద్ద గోదావరి నలభై మూడు అడుగులకు చేరే అవకాశం..**

**-వరద సహాయక చర్యలు చేపట్టిన అధికారులు..**

**-లాంచీలు, గజ ఈతగాండ్లను, సిద్ధంగా ఉంచిన వైనం..**

**-అత్యవసర సమాచారం కోసం కంట్రోల్ రూములు ఏర్పాటు..**

**-భద్రాద్రి ఏజెన్సీలో పలు గ్రామాల రాకపోకలతో పాటు విద్యుత్ సరఫరా నిలిపివేత...**



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. గత ఐదు రోజులుగా కుండపోతతో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు, ప్రాజెక్టులు, పొంగి పొర్లి ఎగువ ప్రాంతాలైన ఇంద్రావతి ప్రాణహిత కాళేశ్వరం మేడిగడ్డతో పాటు సతీష్ ఘడ్, ఒరిస్సా రాష్ట్రాలలో నుండి భారీగా వచ్చిన వరద నీటితో భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది..ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో ఓవైపు జనజీవన%శీ% అస్తవ్యస్తముగా మారగా మరోవైపు అనేక గ్రామాలకు రాకపోకల నిలిచిపోయి గోదావరి పరివాహక ప్రాంత ప్రజలలో ఆందోళన అలుముకుంది. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం శనివారం ఉదయం 9 గంటలకు 32.2 కు చేరుకొని క్రమేపి గోదావరి పెరుగుతూ ఆదివారం భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 6 గంటలకు 36. 30 చేరుకొని క్రమక్రమంగా పెరుగుతూ సాయంత్రం ఐదు గంటలకు 41.90 చేరుకుందని మొదటి ప్రమాద హెచ్చరికకు సమీపాన గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుందని సి డబ్ల్యూ అధికారులు తెలిపారు.. చర్ల మండలం మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతమైన చతిస్గడ్ రాష్ట్రం నుండి లక్షలాది క్యూసెక్కుల నీరు చర్ల ప్రాజెక్టులోకి చేరడంతో ఇంజనీరింగ్ అధికారులు లక్షల59,267 క్యూసెక్కుల నీటిని 25 గేట్లను ఎత్తి దిగువున్న గోదావరిలోకి వదలడంతో గోదావరికి భారీగా వరద నీరు చేరడంతో భద్రాచలం వద్ద గోదారి ఉరకలు పెడుతుంది. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తమయ్యారు ..ఏజెన్సీలో వాజేడు ,వెంకటాపురం , చర్ల ,దుమ్ముగూడెం మండల లలో రోడ్లుమీదికి నీరు చేరి ఇ%శీ% డ్ల ల్ల కు సమీపాన రావడంతో ప్రజలు భయాందోళన గురవుతున్నారు.. దుమ్ముగూడెం మండలం సీతమ్మ నార చీరల ప్రాంతం మునిగిపోయింది.. భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో భద్రాచలంలో జిల్లా కలెక్టర్, జితేజ్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు పర్యటించారు.. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కలెక్టర్ గోదావరి ఉధృతను వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అధికారుల నుఅప్రమత్తం చేసి వరద సహాయక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోని లాంచీలు, గజ ఈతగాండ్లను, అందుబాటులో సిద్ధంగా ఉంచారు.. ఇప్పటికే రామాలయం చప్పిడి దిగువ, స్నానా ల ఘట్టాలు మునిగిపోవడంతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు... స్నానాల ఘట్టాలు మునిగిపోవడంతో ప్రజలను ఎవరిని స్నానాలకు అటువైపు వెళ్ళకుండ చర్యలు చేపట్టారు.. అప్రమత్తమైన అధికారులు కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేశారు, భద్రాద్రి ఏజెన్సీలో పలు గ్రామాల రాకపోకలు విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది.. గత వారం రోజులుగా ముమ్మ రము గా సాగుతున్న వరి నాట్లు భారీ వర్షాల నేపథ్యంలో పనులకు ఆటంకం పరచడమే కాక పంట పొలాలు నీటితో మునగడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు.. గోదావరి భారీ వరదల కారణంగా గోదారి పరివాహక ప్రాంతం మైన వాజేడు వెంకటాపురం చర్ల దుమ్ముగూడెం గ్రామాల ప్రజలు మండల కేంద్రం అవసరాల నిమిత్తం రావాలంటే ప్రమాదాలు ఏర్పడతాయని అధికారులు అప్రమత్తమై పునరావాస కేంద్రాలకు ఎత్తైన ప్రాంతాలకు ముందుగానే ప్రజలను చేర్చడానికి ముమ్మరంగా చర్యలు చేపడుతున్నారు... గోదారి పెరుగుతుండడంతో అధికారులు కలెక్టర్ కార్యాలయం తో పాటు భద్రాచలం ఆర్డీవో ఆఫీసు ఐటీడీ కార్యాలయంలో అత్యవసర సేవల నిమిత్తం సమాచారానికి కంట్రోల్ రూములు ఏర్పాటు చేశారు.

## రేపు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**- పెద్ద వాగు ప్రాజెక్టు పరిధిలో ముంపు గ్రామాల సందర్శన**

**- నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**భద్రాద్రి కొత్తగూడెంబ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )-** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సోమవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఉదయం 10.30గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెద్దవాగు ప్రాజెక్ట్ ను పరిశీలిస్తారు.అనంతరం భారీ వర్షాలకు ఈ ప్రాజెక్టు పరిధిలో ముంపునకు గురైన లోతట్టు గ్రామాలను సందర్శిస్తారన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంలో నూతన డ్రెయినేజీ నిర్మాణ పనులకు, బోదులబండ గ్రామం వద్ద రోడ్డు అభివృద్ధి పనులతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% ప్రహరీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారని దయాకర్ రెడ్డి తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ఆషాడం బోనమెత్తిన జూలూరుపాడు ప్రజలు

**-గ్రామ దేవత కోట మైసమ్మ తల్లికి బోనం,ప్రత్యేక పూజలు**

**-ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం**







**జూలూరుపాడు,సూర్య ( మేజర్ న్యూస్ )-** ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా ఆదివారం గ్రామదేవత కోట మైసమ్మ తల్లికి మహిళలు బోనాలు సమర్పించారు. కోట మైసమ్మ తల్లి ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో బోనాల సమర్పించే కార్యక్రమానికి ఏర్పాట్లు చేసారు.ముందుగా గ్రామంలోని మహిళలు ఇళ్ల వద్ద నుంచి బోనాలు ఎత్తుకొని రామాలయం వద్దకు సామూహికంగా చేరుకున్నారు.అనంతరం డప్పు వాయిద్యాలు నడుమ చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ఆటపాటలతో కోట మైసమ్మ తల్లి ఆలయం వద్దకు వచ్చారు. కోరిన కోర్కెలు తీర్చే గ్రామ దేవతకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో,ఆయురారోగ్యాలతో ప్రజలు ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం కోట మైసమ్మ తల్లి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెదవాగు ఘటన చాలా బాధాకరం

### -పాత్రికేయ సమావేశంలో మంత్రి తుమ్మల

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )-**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ , ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి అశ్వరావుపేట మండలం పెదవాగు ప్రాజెక్టు గండి ప్రదేశాన్ని ఆదివారం పరిశీలించారు.ఈ పర్యటన అనంతరం పాత్రికేయుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ పెదవాగు ఘటన చాలా బాధాకరమని దీనివల్ల చాలా ఆస్తి నష్టం తో పాటు గ్రామాల్లో పేదలు చాలా ఇబ్బందికర పరిస్థితులను తెలిపారు. అదృష్టవశాత్తు జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యల వల్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగకుండా చూడగలిగామని,ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. వరద ప్రభావంతో ఇబ్బందులు పడుతున్న రైతులు అందరిని ప్రభుత్వం అన్ని విధాలుగామంత్రి తెలిపారు. కొత్తూరు గ్రామంలో విద్యుత్ ఘాతుకంతో మృతి చెందిన వేణు మురళి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి తెలిపారు. పెద్దవాగు ఉమ్మడి రాష్ట్రానికి చెందినది కాబట్టి రెండు రాష్ట్రాలు నిధులు ఇవ్వాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి రాబోయే సీజన్లో ఇప్పుడు ఉన్న వరద కు తగ్గట్టుగా పటిష్టమైన డిజైన్ తో శాశ్వత ప్రతిపాదిక పైన ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని మూడు గేట్లు అదనంగా ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. వరదల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సెలవులపై వెళ్లరాదని, అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

# ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

### -సమాజాభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకం
### - కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
ఆర్యవైశ్యులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. లక్ష్మీదేవిపల్లి మండలపరిధిలోని దారా ఫంక్షన్ హాల్ నందు ఆదివారం జగిరిన ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభకు అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సమాజాభివృద్ధిలో అభివృద్ధిలో ఆర్యవైశ్యల ప్రాత ప్రముఖమైందన్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన ఆర్యవైశ్యులు తమ వ్యాపారాలకు పరిమితం కాకుండా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆర్యవైశ్య పేదలతోపాటు ఇతర వర్గాల పేదలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తూ తోడ్పాటునందించడం అభినందనీయమన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించని పరిస్థితిలో సంఘం ద్వారా తాగునీరు, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, పేద కుటుంబాల వివాహాలకోసం ఆర్థిక చేయూతనందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్ రాందాస్ నాయక్, జడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత, సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు దారా రమేష్, నాయకులు దోసపాటి వెంకటేశ్వర్ రావు, శారద, విజయ్ భాస్కర్, రామలింగం, చంద్రగిరి శ్రీనివాసరావు, లగడపాటి రమేష్, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వ సహాయం అందాలి





### - వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ,సూర్య (మేజర్ న్యూస్ )-**
ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ , ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి అశ్వరావుపేట మండలం పెదవాగు ప్రాజెక్టు గండి ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం గుమ్మడవెల్లి గ్రామంలో వరదల వల్ల దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి, అక్కడ ప్రజలతో మాట్లాడి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు . మండలంలో వరద తాకిడి వల్ల నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సహాయక చర్యలుచేపట్టాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. అనంతరం దమ్మపేట మండలం కొత్తూరు గ్రామం లో గల గిరిజన మహిళా డిగ్రీ కళాశాల లో ఇరిగేషన్, రెవెన్యూ,పంచాయతీ, విద్యుత్, వైద్యం, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఐటీడీఏ , పోలీస్ అధికారుల తో వరద వల్ల జరిగిన పంట నష్టం , తర్వాత తీసుకో వలసినచర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందు గా నీటి పారుదల శాఖ అధికారులను గండి పడటానికి గల కారణాలను వారు తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఇరిగేషన్ ఈ ఈ ని ప్రాజెక్టుని ఎప్పుడూ తనిఖీ చేశారని ప్రశ్నించగా జూన్ నెలలో చేశామని సమాధానం ఇచ్చారు. జులైలో ఎందుకు నిర్వహించలేదని ఆగ్రహించారు. వరదను ముందుగా అంచనా వేసి గేట్లను తెరిచి ఉంటే నష్టం వాటిల్లేదు కాదని తెలిపారు.ప్రాజెక్టు గండి పడటానికి గల కారణాలనుసమగ్ర విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలనికలెక్టర్ ను కోరారు. రెవెన్యూ అధికారులను వరదలు అనంతరం తీసుకున్న చర్యలు పై వివరణ అడగగా కొత్తగూడెం ఆర్డిఓ మాట్లాడుతూ వరద గురి అయిన గుమ్మడవల్లి, కొత్తూరు, ఆనంతారం గ్రామాలలోని 70 కుటుంబాలకు చెందిన 250 మందికి పునరావాసం కల్పించామని తెలిపారు. కుటుంబానికి పది కేజీల బియ్యం, కందిపప్పు మంచి నూనె ప్యాకెట్, కూరగాయలు ఆదివారం సాయంత్రం లోపల అందజేయాలని మంత్రి ఆదేశించారు.జిల్లా పంచాయతీ అధికారితో మండలంలోని అన్ని గ్రామాలలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, బ్లీచింగ్, ఫాగింగ్ మరియు శానిటేషన్, సురక్షిత మంచినీరు అందించాలని. వరదల అనంతరం అంటూ వ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత పాటించాలని మంత్రి ఆదేశించారు.విద్యుత్ శాఖ వారితో మాట్లాడుతూ అన్ని గ్రామాలలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ సరఫరా పునరుద్ధించాలని ఆదేశించారు. వైద్యశాఖ అధికారులతో మాట్లాడుతూ వరదల అనంతరం గ్రామాలలో ప్రజలు విష జ్వరాల బారిన పడతారని, ప్రతి గ్రామంలో ఏఎన్ఎంలు, అంగన్వాడి ఆశాలతో ఇంటింటికి సర్వే చేయించి ప్రజల ఆరోగ్యాలు తెలుసుకోవాలని ప్రజల ఆరోగ్యం బాధ్యత ప్రభుత్వ వైద్యుల దేనని, అదనంగా సిబ్బంది,వాహనం అవసరమైతే జిల్లా కలెక్టర్ గారికి ప్రతిపాదన పంపాలని ప్రజల ఆరోగ్యం పట్ల ఎటువంటిది నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు.

వైద్య మరియు పంచాయతీ శాఖ సమన్వయంతో అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సి ఈ ఏ.శ్రీనివాసరెడ్డి రెడ్డి, ఎస్సీ ఎస్ శ్రీనివాస రెడ్డి,కొత్తగూడెం ఆర్డీవో మధు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, ఆర్ అండ్ బి ఈ శ్రీనివాసరావు, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఎన్పీడీసీఎల్ ఎస్సీ బికం సింగ్, అశ్వరావుపేట తాసిల్దార్, డీఎస్పీ పాల్వంచ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో ఘనంగా గురు పౌర్ణమి సంబరాలు

### - భక్తులతో కిటకిటలాడిన సాయిబాబా మందిరాలు.

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-**
ఇల్లందు పట్టణంలోని హరి హర క్షేత్రంలో కొలువైన షిర్డీ సాయిబాబా మందిరంలోనూ, జగదాంబ సెంటర్లోని సాయిబాబా మందిరంలో ఆషాడ పౌర్ణమి నాడైన నేడు ఆదివారం భక్తులతో కిటకిటలాడాయి. గురువులకి గురువైన రాజ మహర్షి వ్యాస మహర్షి ఆషాడ పౌర్ణమి న జరిగే జన్మదిన సందర్భంగా గురు పూర్ణిమ నిర్వహిస్తారని వేద పండిత బ్రాహ్మణులు తెలిపారు. వ్యాస మహర్షి రాసిన మహాభారతంలోని వివిధ పాత్రల ద్వారా గురువుల యొక్క ప్రాముఖ్యతను, భగవద్గీతలో కృష్ణుడు ద్వారా చెప్పించిన ధర్మ సూక్ష్మాలను, ధర్మ సూక్తులు, విష్ణు సహస్ర నామములో భీష్ముడు చేత చెప్పించిన ధర్మ సూక్ష్మాల ద్వారా గురుబోధ చెప్పించిన వ్యాస మహర్షి జన్మదిన సందర్భంగా ఆషాడ శుద్ధ పౌర్ణమి నాడు గురు పౌర్ణిమ నిర్వహిస్తారని తెలిపారు. అనంతరం ఒక గురువుగా షిరిడి సాయిబాబా చేసిన బోధనలో శ్రద్ధ, సబూరి,సబ్కా మాలిక్ ఏక్ హై అని



బోధిస్తూ,అందరినీ పరిపాలించే దేవుడు ఒక్కడేనని హితబోధ చేశారని వ్యాస మహర్షి ఆలయాలు లేనందున షిరిడి సాయిబాబా నే గురువు గా భావించి షిర్డీ సాయిబాబా మందిరంలోనే ఎక్కువగా గురుపౌర్ణమి జరుపుతారని తిరుపతి వెంకటేశ్వరుడి తర్వాత అంతటి పూజలు అందుకుంటున్న షిర్డీ సాయిబాబాకు భక్తులు అధిక సంఖ్యలో ఉన్నారని పండితులు పేర్కొంటున్నారు.

# జూలూరుపాడు "పొలిమేర రోడ్డు" రాకపోకలు బంద్



- అభివృద్ధికి నోచుకొని వందేళ్ళ చరిత్ర కలిగిన రోడ్డు
- ప్రతి ఏటా వర్షాకాలంలో పెద్ద సమస్య
- పట్టించుకోని పాలకులు, ప్రజాప్రతినిధులు



**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)-**
వందేళ్ల చరిత్ర కలిగిన పొలిమేర రోడ్డు..మండల కేంద్రమైన జూలూరుపాడు, వెంగన్నపాలెం గ్రామాల సరిహద్దు రహదారి..రెండు గ్రామాలకు సరిహద్దుగా ఉన్న పొలిమేర రోడ్డు ఏళ్లనాటి నుంచి అభివృద్ధికి నోచుకోవడం లేదు.ఈ రహదారిపై రాకపోకలు సాగిస్తున్న రైతులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.మండల కేంద్రంలోని పొలిమేర రహదారిని సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. రెండు రెవిన్యూ గ్రామాలకు సరిహద్దుగా ఉన్న పొలిమేర రోడ్డును రైతులు పొలాలకు వెళ్లేందుకు తరాల నుంచి ఉపయోగిస్తున్నారు. మండల కేంద్రంలో కొత్తగూడెం, తల్లాడ వెళ్ళే రాష్ట్రీయ రహదారికి సమీపంలో పొలిమేర రోడ్డు ఉంది. ఎర్రచెరువు నుంచి ప్రధాన రహదారిని కలుపుకుంటూ ఎర్రగుట్ట వరకు పొలిమేర రోడ్డుపైన రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ప్రతి ఏటా వర్షాకాలంలో ఈ రోడ్డు బురద మయంగా మారుతుంటుంది. రోడ్డుకు ఇరువైపులా ముళ్ళ చెట్లు, మోకాళ్ళలోతు బురద కావడంతో నడవడానికి వీలులేకుండా మారుతుంది. గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో పొలిమేర రోడ్డుపై పూర్తిగా రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రధాన రహదారి బిటి రోడ్డుపై రైతులు, పశువులు, ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు, వ్యవసాయ కూలీలు రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారిపై రాకపోకల కారణంగా ఒక్కోసారి ప్రమాదాల బారిన పడుతున్నామని రైతులు వాపోతున్నారు. తరాల నాటి పొలిమేర రోడ్డు దుస్థితిని పరిశీలించిన నాటి వైరా నియోజకవర్గ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ చొరవతో గత మూడు ఏళ్ల క్రితం ఉపాధి హామీ పథకం నుంచి 60 లక్షలు ప్రత్యేక నిధులను మంజూరు చేశారు. దీంతో జూలూరుపాడు ఎస్సీ కాలనీ నుంచి కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం వరకు మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ చొరవ కారణంగా కిలోమీటర్ మేర సిమెంట్ రహదారిని నిర్మించారు. ఈ నిర్మాణం కారణంగా కొంతమేర ప్రజల రోడ్డు సమస్య తీరినట్లయింది. దీనికి అనుసంధానంగా ఆర్ అండ్ బి ప్రధాన రహదారి వరకు కేవలం కిలోమీటర్ అస్తవ్యస్తంగా ఉన్న మట్టి రోడ్డును మెటల్ రోడ్డు లేదా సిమెంట్ రోడ్డు నిర్మించేందుకు పాలకులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల పలు ఆరోపణలు తలెత్తుతున్నాయి. అభివృద్ధికి నోచుకోక పూర్తిగా రాకపోకలు నిలిచిపోయిన పొలిమేర రోడ్డును అభివృద్ధి చేసేందుకు ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించాలని అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నారు.

---





## మంగయ్య బంజర్ లో ఘనంగా బోనాలు జాతర

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-**
మండల పరిధిలోని మంగయ్య బంజర గ్రామంలో పెద్దమ్మ తల్లికి ఆదివారం బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల కార్యక్రమంలో మంగయ్య బంజర గ్రామస్తులతో పాటు ఇందిరానగర్ గ్రామానికి చెందిన భక్తులు కూడా భారీ సంఖ్యలో పాల్గొన్నారు. బోనాలు ఎత్తుకున్న మహిళలు డప్పు వాయిద్యాల నడుమ గ్రామంలో ప్రదర్శనగా బయలుదేరి పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకుని పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందని గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో పాటు పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని పూజలు చేయటం సంప్రదాయంగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 214 కోట్ల అభివృద్ధి జరిగితే అది అభివృద్ధి కాదా..?



-ప్రజాక్షేత్రంలో గెలవలేని వ్యక్తులు విమర్శిస్తే సహించేది లేదు
-కౌన్సిల్ మొత్తాన్ని నిందిస్తే తగిన గుణపాఠం చెప్తాం
-మున్సిపల్ కౌన్సిల్ పై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ముక్తకంఠంతో ఖండిస్తున్నాం
-విమర్శలు చేస్తున్న వ్యక్తులంతా రాజకీయ నిరుద్యోగులే-
మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి

**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్):**
కొత్తగూడెం మున్సిపాలిటీలో గడిచిన నాలుగున్నర సంవత్సరాలలో సుమారు 214 కోట్లతో ప్రజా మౌలిక వసతులు, ప్రజా అవసరాలను మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు, ప్రస్తుత శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు సహకారంతో అభివృద్ధి జరిగితే అది అభివృద్ధి కాదా..! అంటూ కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రశ్నించారు .ఆదివారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీలో 36 వార్డుల్లో స్వచ్ఛ వాహనాలు, ట్రాక్టర్స్ , జెసిపి, డ్రైన్ క్లీనింగ్ మిషిన్ జెసిపిలు తదితర శానిటేషన్ వాహనాలతో స్వచ్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దితేనే కొత్తగూడెం మున్సిపాలిటీ కి స్వచ్ తెలంగాణ అవార్డు వచ్చిందని ఇది అభివృద్ధి కాదా అని ఆమె విమర్శకులను ప్రశ్నించారు. గూడు, నీడలేని పేదలకు ఇంటి స్థలాలు డబల్ బెడ్ రూములు మంజూరు చేపిస్తే కండ్లు ఉండి కూడా చూడలేని కబోదుల్లాగా మీరు విమర్శలు చేస్తున్నారని ఇది వారి అవివేకానికే నిదర్శనమని ఆమె ఘాటుగా విమర్శించారు. స్థానిక శాసనసభ్యులు ఎన్నికైన ఆరు నెలల్లోనే 124 కోట్లతో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం 400 కోట్ల పైచిలుకు ధనంతో బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం అభివృద్ధి కాదా అని అన్నారు. సొంత ప్రయోజనాల కోసం ఒక వ్యక్తిని ,ఒక వ్యవస్థను విమర్శిస్తే సూర్యుడు మీద ఉమ్మేస్తే అది వారి మీదనే పడుతుందని వీటిలో అవినీతి జరిగితే ఏ వ్యక్తి తప్పు చేశారో ఆ వ్యక్తిపై విమర్శ చేయండి అంతేతప్ప 36 మంది కౌన్సిల్ సభ్యులను విమర్శిస్తే కౌన్సిల్ తగిన గుణపాఠం చెప్తుందని ఆమె హెచ్చరించారు. మీకు ప్రజా ప్రతినిధులు కావాలని ఆకాంక్ష ఉంటే ప్రజాక్షేత్రంలో గెలవండి ప్రజా సమస్యలపై పోరాడుదాం రండి అంతేతప్ప రాజకీయ నిరుద్యోగతతో ప్రజాక్షేత్రంలో గెలిచిన ప్రజాప్రతినిధుల్ని విమర్శిస్తే ఎవరేంటో ప్రజలకు తెలపాల్సి వస్తుందని ఆమె సోషల్ మీడియా ద్వారా విమర్శలు చేస్తున్న వారిని ఘాటుగా హెచ్చరించారు. కౌన్సిల్ మొత్తం పై నిందారోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కౌన్సిల్ సభ్యులు ముక్తకంఠంతో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 20 మంది కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు





**అశ్వాపురం,సూర్య ( మేజర్ న్యూస్ )-**
మండల కేంద్రంలోని కాల్వ బజార్ లో ఉన్న శ్రీ శిరిడి సాయి నాధుని ఆలయంలో ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ ధర్మకర్త నలగట్ల సత్య ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం మహిళలు ఆషాడం బోనాలు సమర్పించారు. సాయినాధుని ఆలయంలో ఏర్పాటుచేసిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు, మహిళలు, పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మణుగూరులో భారీ వర్షానికి కూలిన రేకుల షెడ్డు

### -నిరాశ్రయులకు బౌద్ధం అభిమానులు 3000 రూపాయలు
### - స్థానికులు 1500 రూపాయలు ఆర్థిక సహాయం అందచేత

**మణుగూరు ,సూర్య (మేజర్ న్యూస్ )-**

గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని విఠల్ రావు నగర్ లో శనివారం రాత్రి ఒక రేకుల షెడ్డు పూర్తిగా కూలిపోయింది.నివాసముంటున్న గోగుల జయలక్ష్మి ఆమె కుటుంబ సభ్యులు నిరాశ్రయులయ్యారు,భర్త లక్ష్మయ్య మృతితో జయలక్ష్మి కూలినాలీ చేసుకుని ఇద్దరు కుమార్తెలు,లలిత,తులసి లను పోషించు కుంటూ రేకుల షెడ్డులో నివసిస్తోంది,భారీ వర్షం ఆమె పాలిట శాపంగా మారింది . ఆకస్మికంగా అర్ధరాత్రి రేకుల షెడ్డు కూలిపోయినప్పుడు గమనించిన ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ బాధిత కుటుంబాన్ని మణుగూరు ఓసి సింగరేణి కార్మికుడు మందా కోటేశ్వరరావు (ఎలక్ట్రీషియన్) భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా దిక్కుతోచని స్థితిలో ఉన్న వారిని కాపాడడంతో ఆయన్ని విఠల్ రావు నగర్ వాసులు అభినందించారు. సంఘటన సమాచారం తెలుసుకున్న బౌద్ధం అభిమాన సంఘం నాయకులు పూర్వ విఠల్ రావు నగర్ వాసి ఐ ఎఫ్ టి యు నాయకులు ఏ మంగీలాల్ 3000 రూపాయలు, విఠల్ రావు నగర్ వాసులు సామాజిక కార్యకర్తలు 1500 రూపాయలు నిరాశ్రయులైన జయలక్ష్మి కి ఆదివారం ఉదయం నగదును అందజేసి తమ ఔదార్యాన్ని



చాటుకున్నారు.

ఈ సందర్భంగా మంగీ లాల్ మాట్లాడుతూ భారీ వర్షాలకు రేకుల షెడ్డు కూలి నిరాశ్రయులైన జయలక్ష్మి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని కోరారు ఈ విషయమై బాదిత కుటుంబంతో ఎమ్మెల్యే ని కలుస్తామని తెలిపారు. అలాగే సామాజిక కార్యక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్న మణుగూరు , ఇతర ప్రాంతాలకు చెందిన స్వచ్ఛంద సంస్థలు జయలక్ష్మి కుటుంబానికి అండగా నిలవాలని పత్రిక ముఖంగా కోరారు. జయలక్ష్మి కి ఆమె కుమార్తెలకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలోమణుగూరు బౌద్ధంఅభిమానులు స్థానికులు రాదాకృష్ణ,జెశ్రీకాంత్,సత్తిబాబు, పోచమ్మ,అన్నపూర్ణ.ఇందిరా,మంజుల,భవాని,లక్ష్మితదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ చేసిన అన్యాయానికి
# నా కొడుకు నేపాల్ దేశం బాట పట్టాడు









### - దేశ పాలకుల పై నమ్మకం పోయింది
### - అందుకే సైకిల్ పై నేపాల్ దేశం వెళుతున్న..... సంజయ్ లోద్

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు జే కే 5 ఓపెన్ కాస్ట్ కింద భూములు కోల్పోయిన తమకు సింగరేణి సంస్థ ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకపోవడంతో మనస్థాపానికి గురి అయిన మా కుమారుడు ఈ దేశ, రాష్ట్ర పాలకులపై విరక్తి చెంది నేపాల్ దేశానికి బయలుదేరి వెళ్లాడని సుందర్ లాల్ లోద్ పేర్కొన్నారు. గత ఐదారేళ్లుగా సింగరేణి సంస్థ స్వాధీనం చేసుకున్న మా భూమికి పరిహారాన్ని ఇవ్వాలని పోరాటం చేస్తున్నప్పటికీ సింగరేణి యజమాన్యం పట్టించుకోలేదని ఆయన వాపోయాడు. జిల్లా కలెక్టర్, సింగరేణి సీ అండ్ ఎండి, కేంద్ర,రాష్ట్ర మంత్రులకు, తెలంగాణ ముఖ్యమంత్రి కి సైతం తమ గోడు వినిపించినప్పటికీ ఎలాంటి ఫలితం లభించలేదని సుందర్లాల్ ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల క్రితం ఈ విషయమై తాను స్థానిక గోవింద సెంటర్లోని బిఎస్ఎన్ఎల్ టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుందామని ప్రయత్నం చేయడంతో కింద నుండి పోలీస్, సింగరేణి అధికారులు తనకు న్యాయం చేస్తామని చెప్పడంతో టవర్ దిగానని ఆ తర్వాత ఎవరూ పట్టించుకోలేదని ఆయన పేర్కొన్నారు. సింగరేణి సంస్థ తమకు చేసిన అన్యాయాన్ని ప్రజలకు తెలియజేయాలన్న ఉద్దేశంతో జీవనోపాధిగా ఎంచుకున్న ఎడ్ల బండికి సింగరేణి సంస్థ అన్యాయం చేసిందంటూ ఒక ఫ్లెక్సీ కట్టి తిరుగుతుండగా ఎస్ అండ్ పి సి వారు తమను అనేక విధాలుగా వేధించారని, ఇటీవల పూస పెల్లి అడవి నుండి తాను ఎడ్ల బండి తీసుకుని వస్తుండగా ఇల్లందు ఎస్ అండ్ పిసి వారు అటకాయించి వేధిస్తుండటంతో బండి ఎడ్లను వదిలేసి ఇంటికి వచ్చానని సుందర్ లాల్ పేర్కొన్నారు. అయితే ఇవన్నీ కల్లారా చూస్తున్న తన కుమారుని గుండె చలించిపోయి తమ గోడును ఏ అధికారి రాజకీయ నాయకుడు పట్టించుకోవడం లేదని మనస్థాపన చెంది ఎవరికి చెప్పకుండా, ఈ దేశంలోనే ఉండకూడదనే నిర్ణయం తీసుకొని నేపాలకు బయలుదేరి వెళ్లారని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు ఎంత ప్రాదయబడిన వినకుండా తమకు చెప్పకుండానే సైకిల్ పై బయలుదేరి వెళ్లాడని అన్నారు. తమ రోదనను ఎవరికి వినిపించాలో అర్థం కావడం లేదని, కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న కుమారుడు నేపాల్ దేశానికి వెళ్లడానికి సింగరేణి వారి వేధింపులే కారణమని ఆయన పేర్కొన్నారు.లిదేశ పాలకులపై నమ్మకం పోయింది.అందుకే నేపాల్ వెళుతున్న సంజయ్ లోద్‌లి తమ భూముల నష్టపరిహారం విషయంలో సింగరేణి యాజమాన్యం, తెలంగాణ రాష్ట్ర పాలకుల నిర్లక్ష్యం కారణంగానే తాను దేశం వదిలి నేపాల్ దేశానికి బయలుదేరి వెళ్తున్నానని సుందర్ లాల్ లోద్ కుమారుడైన సంజయ్ లోద్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. స్థానిక, జిల్లా,రాష్ట్ర, దేశ నాయకులకు తమ గోడు వినిపించినప్పటికీ ఎవ్వరూ పట్టించుకోలేదని, కాబట్టి మనస్థాపానికి గురి అయిన తాను సైకిల్ పై నేపాల్ కు బయలుదేరి వెళుతున్నానని పేర్కొన్నారు. తెలంగాణ బార్డర్ నుండి చేసిన వీడియో లో ఇలా ఉంది. ఇల్లందు సింగరేణి జనరల్ మేనేజర్ సార్... నేను ఎడ్ల బండి నడుపుకుంటున్న సుందర్ లాల్ లోద్ కుమారున్ని... తెలంగాణను వదిలి వెళ్తున్నానని తనకు బాధగా లేదని, కానీ మా తాత, ముత్తాతలు వచ్చి ఆనాడు ఇల్లందులో బొగ్గు వెలికి తీస్తేనే ఈనాడు మీరంతా సింగరేణిలో ఉద్యోగాలు చేస్తున్నారని, మా భూమి విషయంలో జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి సైతం న్యాయం చేస్తారన్న నమ్మకం పోయిందని, ఈ దేశంలో బతకలేకనే తాను దేశం విడిచి వెళ్తున్నానని పేర్కొన్నారు.

# రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగించాలి

### -మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ

**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )-**



రాయల చంద్రశేఖర్ 50 ఏళ్లు విప్లవోద్యమంలో ప్రజల కోసం ఎవలేని త్యాగం చేశారని, ఆయన నమ్మిన సిద్ధాంతం సోషలిజం కోసం కార్యకర్తలు, ప్రజలు పోరాడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం ఆకాల మృతి చెందిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, ఎక్స్ ఆఫీషియో మెంబర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయల చంద్రశేఖర్ చిత్ర పటానికి పుష్పగుచ్చాలుంచి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జాటోత్ కృష్ణ మాట్లాడుతూ. అమరుడు రాయల చంద్రశేఖర్ బాల్యం నుండే ఆయన పెదనాన్న రాయల వెంకట నారాయణ, సోదరుడు రాయల సుభాష్ చంద్రబోస్ బాటలో నడిచాడని, ఆనాటి నుండి నేటి వరకు 50 ఏళ్ల పాటు విప్లవొద్యమంలో కొనసాగరని తెలిపారు. 1972లో ఖమ్మంలో ఎస్సార్ అండ్ బీజేఎస్ఆర్ కళాశాలలో విద్యార్థి సంఘ ఎన్నికలలో సహాయ కార్యదర్శిగా గెలిచి, పిడిఎస్యు లో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని ఆయన తెలిపారు. 1975లో ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడిపి పార్టీ ఇచ్చిన పనిలో భాగంగా ఏజెన్సీ ప్రాంతంలో దలాలలో పనిచేస్తూ పోడు భూముల కోసం పోరాటాలు చేశాడని ఆయన అన్నారు. పార్టీ ఇచ్చిన బాధ్యతల ప్రకారం ఖమ్మం, వరంగల్, పశ్చిమగోదావరి గుంటూరు, హైదరాబాద్ జిల్లాలలో బాధ్యతలు నిర్వహించాడని వారు తెలిపారు. ఎన్నో ఎన్కౌంటర్లో నుండి తప్పించుకున్నాడని, ఎల్లన్న ఎన్కౌంటర్ సందర్భంగా కూడా ప్రజలకి ధైర్యం చెప్పి నిలబెట్టాడని, ముఖ్యంగా ఇల్లందు ప్రాంతంలో చెరగని ముద్ర వేశారని ఆయన తెలిపారు. కాచనపల్లి, ముస్ని ఎన్కౌంటర్లో ఐదుగురు అమరులు చనిపోయినప్పుడు ప్రజలను నిలబెట్టరని వారు చెప్పారు. చంద్రశేఖర్ అన్న నమ్మిన సిద్ధాంతం కోసం ఆశయాల కోసం ప్రజలు కార్యకర్తలు పని చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఏదులాపురం గోపాలరావు,బానోత్ ధర్మ, డివిజన్ నాయకులు గుగులోత్ రామచందర్, పెద్ద బోయిన సతీష్ రాజశేఖర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# టైక్వాండో మొగిలి మాస్టర్ ను ఘనంగా సన్మానించిన విద్యార్థులు

**కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురు పౌర్ణమి నాడు ఆదివారం మధ్యాహ్నం బూడిది గడ్డలో ప్రభుత్వ పాఠశాలలో టైక్వాండో విద్యార్థులు గురుపౌర్ణమి ను పురస్కరించుకుని విద్యార్థిని విద్యార్థులు ఘనంగా తమ గురువు మొగిలి టైక్వాండో మాస్టర్ ని ఘనంగా సన్మానించి శాలువాతో సత్కరించి గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ నరేష్ టైక్వాండో శిక్షణ అభ్యసించిన విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



# వరద ప్రభావిత ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండాలి

**– డిఎల్పిఓ సుధీర్ కుమార్**

**పినపాక సూర్య (మేజర్ న్యూస్)**–అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉంటూ సహాయ, పునరావాస చర్యలు చేపట్టాలని డిఎల్పిఓ సుధీర్ కుమార్ ఆదేశించారు. శనివారం పినపాక మండలంలో ఆకస్మికంగా పర్యటించారు . చింతల బయ్యారం రాయి గూడెం వద్ద గోదావరి వరద పరిస్థితిని పరిశీలించారు . ఎల్ జి రెడ్డిపల్లి ఈ బయ్యారం గ్రామంలో పెద్ద వాగు ప్రవాహాన్ని పరిశీలించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ వరదల నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వరద సహాయక చర్యలకు సంబంధించిన సామగ్రి, ఇతర పరికరాలను సిద్ధం చేసుకోవాలన్నారు. పునరావాస కేంద్రాలకు తాత్కాలిక లేఅవుట్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన నిత్యావసర సరకులు సిద్ధం చేయాలన్నారు. గోదావరి మొదటి ప్రమాద హెచ్చరిక రాగానే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని, అవసరమైన బోట్లు, గజ ఈతగాళ్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ సెక్రటరీలు



పాల్గొన్నారు.

## చేపలు పట్టడానికి వెళ్లి వ్యక్తి గల్లంతు



**పినపాక సూర్య (మేజర్ న్యూస్)**–
వాగులో చేపలు పట్టడానికి వెళ్ళి వ్యక్తి గల్లంతు అయిన ఘటన ఆదివారం పినపాక మండలంలో చోటు చేసుకుంది.స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని పోట్లపల్లి పంచాయితీ గ్రామానికి చెందిన పాయం నాగేశ్వరరావు (26), గ్రామ సమీపంలోని పెద్దవాగు చెక్ డ్యాం వద్ద మరో వ్యక్తి కలిసి, చేపలు పట్టడానికి వెళ్ళారు.ఈ క్రమంలో వాగు వరద ఉధృతి పెరగడంతో, మునిగిపోయారు. మరో వ్యక్తి ఈత కోట్టుకోని వాగు ఒడ్డుకు చేరుకున్నాడు.వాగులో పాయం నాగేశ్వరరావు మునిగిపోయాడని, స్థానికులకు, కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఏడూళ్ళ ఎస్.ఐ రాజ్ కూమార్,ఎంపిడిఓ రామకృష్ణ, తాసిల్దార్ సూర్యనారాయణ, ఎంపీవో వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కళ్యాణి ఘటన స్థలానికి చేరుకోని పరిశీలించారు. సహాయక,చర్యలు చేపట్టారు. మృతుడి కోసం గజ ఈత గాళ్ళుతో గాలింపు చర్యలు చేపట్టారు. పోట్లపల్లి చేక్ డ్యామ్ సమీపంలో కిలోమీటర్ వరకు చేపట్టిన గాలింపు చర్యలు చేపట్టారు. ఆర్డీవో దామోదర్ రావు సంఘటనా స్థలానికి చేరుకొని ఆ ప్రాంతానికి ఎవరూ చేరకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## పొడెం వీరయ్యని కలిసిన వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి లక్ష్మణ్ రావు



**పినపాక సూర్య (మేజర్ న్యూస్)**–
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పోస్టులో భాగంగా ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ గా పదవి పొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొడెం వీరయ్య ని మర్యాదపూర్వకంగా కలిసిన పినపాక మండల వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణ్ రావు. ఈ సందర్భంగా నేను మాట్లాడుతూ పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని సాగులో ఉన్న రైతులకు హక్కు పత్రం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయ అధికారి బేగ్, ఏఈ కొమరం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు .

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మడత



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**–గురు పౌర్ణమి సందర్భంగా స్థానిక జగదాంబ సెంటర్లోని సాయిబాబా ఆలయంలో మున్సిపల్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మడత వెంకట్ గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఏడాది మంచి వానలు కురావాలని, ఇల్లందు పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ బాబాను వేడుకున్నారు. అనంతరం పండితులు వేద మంత్రాలతో ఆయనను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా పొలిటికల్ కమిటీ చైర్మన్ గా కొదుమూరి



**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)**– మండల కేంద్రం పాపకొల్లు గ్రామానికి చెందిన కొదుమూరి కోటేశ్వరరావు ను ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ కమిటీ చైర్మన్ గా నియమిస్తూ జిల్లా అధ్యక్షులు దారా రమేష్ నియామక పత్రం అందించారు.కొత్తగూడెం పట్టణ కేంద్రం దారా ఫంక్షన్ హాల్ లో జరిగిన ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలా కొదుమూరి కోటేశ్వరరావు కు బాధ్యతలు అప్పగించారు.తనను జిల్లా ఆర్యవైశ్య పొలిటికల్ కమిటీ చైర్మన్ గా ఎన్నిక చేసిన జిల్లా అధ్యక్షులు ధారా రమేష్ కు కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కరరావు,జూలూరుపాడు మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ఉడత వెంకటేశ్వరరావు,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉడతా గోపాలరావు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు తొండపు సుబ్బారావు,జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల ప్రసాదరావు,జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం ఉపాధ్యక్షులు ఉడతా పూర్ణచందర్రావు,ఉడతా కొండలరావు,జిల్లా యువజన సంఘం కోశాధికారి కొదుమూరి భాను ప్రకాష్ తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారి




**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్ )**– ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకారంగా గోదావరి పరివాహక ప్రాంతంలో వరద ప్రవాహం క్రమేపి పెరుగుతూ వస్తున్నదని ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల పట్టణం వద్ద ఆదివారం సాయంత్రం 06:51గం నీటి ప్రవాహం 43 అడుగుల స్థాయికి చేరుకోవడంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలకు వెళ్లాలని ఆయన సూచించారు.

## ఆర్యవైశ్య సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెండాల ప్రసాదరావు

**–జిల్లా అధ్యక్షులు దారా రమేష్ సమక్షంలో ప్రమాణ స్వీకారం**





**జూలూరుపాడు, సూర్య ( మేజర్ న్యూస్ )**– జూలూరుపాడు కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త,విజయలక్ష్మి వెరైటీ సెంటర్ ప్రొప్రైటర్ పెండ్యాల ప్రసాదరావు ను ఆర్యవైశ్య సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు. కొత్త గూడెం పట్టణంలోని దారా ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.జిల్లా అధ్యక్షులు గా ధారా రమేష్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన అనంతరం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెండ్యాల ప్రసాదరావు ను జిల్లా అర్గనైజింగ్ సెక్రటరీ గా నియమిస్తూ అధ్యక్షులు ధారా రమేష్ నియామక పత్రాన్ని అందచేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రసాదరావు గతంలో జూలూరుపాడు ఆర్యవైశ్య మండల అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన పదవి కాలంలో ఆర్యవైశ్య సంఘం బలోపేతనికి కృషి చేసారు.అనేక సేవా కార్యక్రమాలలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొని తన సేవా గుణంతో ఆపన్నహస్తం అందించారు.తనకు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు, సహచర కార్యవర్గ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు.ఆర్యవైశ్య సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన పెండ్యాల ప్రసాదరావు కు పలువురు బంధుమిత్రులు,స్నేహితులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

## ముువ్వ విజయ్ బాబును సన్మానించిన టిఆర్ఎస్ నేత యలమద్ది రవి



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**– టిఆర్ఎస్ పార్టీ ఇల్లందు మండల నాయకులు యలమద్ది రవి రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబును ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయనను చైర్మన్గా నియమించినందుకు శుభాకాంక్షలు తెలుపుతూ హైదరాబాద్ బంజారాహిల్స్ లో ఉన్న విజయ్ బాబును పూలమాలతో సత్కరించారు.

## గురు పౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయాల్లో పూజలులి

**జూలూరుపాడు:జూలై 21 సూర్య (మేజర్ న్యూస్)**



మండల కేంద్రం లోని దత్తనగర్ సాయిబాబా ఆలయం లొ గురు పౌర్ణమి సందర్భంగా భక్తుల ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఆదివారం గురు పౌర్ణమి ని పురస్కరించుకొని తెల్లవారు జామున సాయిబాబా ఆలయంలో బాబా కు పంచామృతాలతొ అభిషేకం చేసారు.అనంతరం స్వామి వారిని పట్టు వస్త్రాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు ఆలయానికి వచ్చిన భక్తుల గోత్ర నామాలతో పూజలు చేసారు.వెచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నకిలీ విలేకరులను అరెస్టు చేసిన కొత్తగూడెం వన్ టౌన్ పోలీసులు



**భద్రాద్రికొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )–** బెదిరింపులకు పాల్పడుతున్న నకిలీ విలేకరులను కొత్తగూడెం వన్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి ఆదివారం కేసు నమోదు చేశారు . ఈ సందర్భంగా సిఐ కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం కొత్తగూడెం సన్యాసిబస్తి లో దాసరి సాంబశివరావు కు దూరపు బందువు అయిన దాసరి పూర్ణ అను ఒక ఆడ మనిషిని అక్రమ సంబంధం పెట్టుకున్నదనే అనుమానంతో తన భర్త కొట్టి చంపిన విషయం అందరికి తెలిసిందే .ఈ విషయంలో వారి కుటుంబ సభ్యులను అక్రమ సంబంధం వలన మర్డర్ చేసారని పత్రికలో ప్రచురిస్తామని బెదిరించి వారి దగ్గర ఎలాగైనా డబ్బులు తీసుకోవాలని ఐదుగురు వ్యక్తులు ఆ కుటుంబ సభ్యులపై బెదిరింపులకు పాల్పడ్డారన్నారని వెల్లడించారు.మృతురాలి కుమారుడైన కార్తిక్ కు శ్రీనివాస్ అను వ్యక్తి ఫోన్ చేసి రిపోర్టర్ అని చెప్పి మీ తల్లి అక్రమ సంబంధాలు పెట్టుకున్నదని అందుకే మీ నాన్న మీ తల్లిని చంపాడని,పేపర్లో ఆ విషయాన్ని రాయకుండా ఉండాలంటే మాకు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని బెదిరించినట్లు కార్తీక్ తెలిపినట్లు పేర్కొన్నారు. అదే రోజు రాత్రి సుమారు 9 గంటలకు దాసరి కార్తీక్ ఇంటి దగ్గరకు ఐదుగురు వెళ్లి పత్రికా విలేకరులమని చెప్పి బెదిరించి డబ్బుల కోసం బెదిరించారని విచారణలో తేలిందన్నారు.కానీ అతను డబ్బులు ఇవ్వకపోవడం వల్ల వారు తిరిగి వచ్చేసినట్లు తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వీరు అయిదుగురుపై కేసు నమోదు చేయడం జరిగిందని సిఐ తెలిపారు .కొత్తగూడెం పట్టణంలో కొంతమంది వ్యక్తులు విలేకరులమని చెబుతూ ఒక ముఠాగా ఏర్పడి సామాన్య ప్రజలను డబ్బుల కోసం వేధిస్తున్నారని తమ దృష్టికి వస్తుందని,దీనివలన నిజాయితీగా విలేకరులుగా పనిచేసే వారికి చెడ్డపేరు వస్తుందని 1టౌన్ సీఐ అన్నారు.ఎవరైనా విలేకరులమని చెప్పి ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## భద్రాచలంలో పర్యటించిన దళిత మహానాడు జిల్లా అధ్యక్షులు పుట్టి రవి



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్):–** గోదావరి ముప్పు ప్రాంతాల ప్రజలను పునరవాస కేంద్రాలకు తరలించి అన్ని వసతులు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులు ఎప్పటికప్పుడు గోదావరి వరద పరిస్థితిని అంచనా వేస్తూ ప్రజలకు తెలియజేయాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సురక్షితమైన ఎత్తైన ప్రాంతాలకు తరలించి రక్షణ కల్పించాలని దళిత మహానాడు జిల్లా అధ్యక్షుడు పుట్టి రవి అన్నారు. భద్రాచల పట్టణంలో గోదావరి ముంపుకు గురైన లోతట్టు ప్రాంతాలలో పర్యటించిన ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం గోదారులకు ఇల్లు మునిగి అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని దిక్కుతోచని స్థితిలో వరద బాధితులు ఇబ్బందులు పడుతుంటే పునరావసం పేరుమీద అరకొర సదుపాయాలు కల్పించి వరద బాధితులను నట్టేట్ల ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం ప్రతిసారి వరదలు వచ్చినప్పుడు వరద బాధితులకు అండగా ఉంటాం మెరక ప్రాంతంలో ఇల్లు కట్టించి ఇస్తాం అని వాగ్దానాలు చేయడం తప్ప వరద బాధితులకు ఇల్లు కట్టించి న్యాయం చేసిన దాఖలాలు కాపాడడం లేదని వాపోయారు, ఇప్పటికైనా ప్రభుత్వం వరద బాధితుల కు అండగా ఉండి గత ప్రభుత్వం కట్టించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పాతకొత్తగూడెం ఎస్సి కాలనీ పేదలకు అండగా ఉంటాం





**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ )–** పాతకొత్తగూడెం ఎస్సి కాలనీ పేద కుటుంబాలకు సిపిఐ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పునరుద్ఘాటించారు. పట్టణంలోని పాతకొత్తగూడెంలోని ఎస్సి కాలనీని ఆదివారం సిపిఐ బృందం సందర్శించి కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వీరికోసం తెలంగాణ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ దళిత కాలనీ పేదలకు నాలుగు దశాబ్దాల క్రింతం అప్పటి ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరు చేసిందని, ఈ గృహాల శిధిలావస్తకు చేరాయన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఇండ్లు బీటలు వారి నివసించే పరిస్థితి లేకుండా పోయిందని, ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉండటంతో అధికారులు సమీపంలోని తెలంగాణ పాఠశాలలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారని తెలిపారు. రిక్షా తొక్కుకొని, కూలీ పనులు చేసుకొని జీవించే నిరుపేద కుటుంబాలని, ప్రస్తుతం ఉపాధిలేక ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలని పేర్కొన్నారు. కాలనీలో సుమారు 50 కుటుంబాల ఇండ్లు శిధిలమై నివసించే పరిస్థితి లేకుండాపోయిందని తమపరిశీలనలో తెలిసిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పలుమార్లు ఈ ప్రాంతాన్ని సందర్శించి వారి ఇబ్బందులు తెలుసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్లలో వీరికి తొలి ప్రాధాన్యత కల్పించి ఇండ్లు నిర్మించేందుకు ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని తెలిపారు. అధికారులు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రానికి బాధిత కుటుంబాలు తరలి వెళ్లాలని, అక్కడ అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాస రావు, కిలారు ప్రసాద్, మల్లేష్, పెద్ద వీరయ్య, చల్ల వెంకటేశ్వర్లు, మేకల మల్లేష్, కళ్లకుల భాస్కర్, మంగ, అశోక్, అఖిల్, గోపి, సాయి భాస్కర్, సాయి, సంజయ్ భార్గవ్, మఖ్బుల్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**- శిధిలమైన ఇండ్ల స్థానంలో పక్కా గృహాల మంజూరికి ఎమ్మెల్యే కృషి**
**- పునరావాస కేంద్రాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలి**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**
**- ఎస్సి కాలనీని, పునరావాస కేంద్రాన్ని సందర్శించిన నేతల బృందం**

## విజయవంతమైన ఆటో మోటార్ కార్మికుల రాష్ట్ర మహాసభ

**ఆటో &మోటార్ కార్మికులకు ప్రధాన డిమాండ్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని,**

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–**







ఆటో&మోటార్ కార్మికులకు భద్రతతో కూడిన సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ,ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం ఇల్లెందు పట్టణంలోని ఆటో & మోటార్ రంగ ఉద్యమ అమరవీరుల నగర్ ప్రాంగణమైన కామ్రేడ్ బట్టు శ్రీనివాస్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన తెలంగాణ ప్రగతిశీల ఆటో&మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ ( ఇఫ్ టు )తెలంగాణ రాష్ట్ర5వ మహాసభలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ ప్రారంభోపన్యాసం చేశారు.ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఆర్.జనార్ధన్ ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. తొలుత మహాసభ ప్రారంభానికి ముందు పాత బస్టాండ్ నుండి ఐ ఎఫ్ టు యు కార్యాలయం వరకు ఆటో మోటార్ కార్మికులు వర్షంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఐ ఎఫ్ టు జెండాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి నాగేశ్వరరావు ఆవిష్కరించగా ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు,ఈ నరేష్,బి నాగేష్ వ్యవహరించారు. అనంతరం ఆటో మోటార్ కార్మికుల రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆర్ జనార్ధన్‌లు ప్రసంగిస్తూ ప్రాణాలను అర చేతిలో పెట్టుకుని వాహనాలను నడుపుతున్న డ్రైవర్లకు ప్రభుత్వ చట్టాలు వురితాళ్లుగా మారాయని విమర్శించారు.ఆటో, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంలో పాలకులు ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. కరోనా కాలాన్ని అడ్డుపెట్టుకొని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని విమర్శించారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం పాత చట్టాల పేరుతో కొత్త చట్టాలు తీసుకువచ్చి నూతన మోటర్ వెహికల్ చట్టం ప్రకారం హిట్ అండ్ రన్ చట్టాన్ని తీసుకువచ్చి డ్రైవర్స్ జీవితాన్ని ఉరితాడుగా మార్చిందని వారు అన్నారు.రాష్ట్రంలో 25 లక్షల మంది డ్రైవర్లుగా పనిచేస్తున్నారని వారికి సంక్షేమ బోర్డు లేకపోవడం వలన అనారోగ్యాలకు గురై దుర్భర జీవితం గడుపుతున్నారని వారన్నారు.బ్యాంకు ఫైనాన్స్,ఆర్టీవో విచ్చలవిడి పన్నులు, టాక్సీల రూపంలో డ్రైవర్స్ పై ఆర్థికభారం మోపుతున్నారని కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇవ్వాల్సిన లైసెన్స్ ని సవరణల పేరుతో ప్రైవేట్ సంస్థలకి అప్పజెప్పి వ్యాపారం మొదలు పెట్టిందని,పాత పద్ధతిలోని లైసెన్సులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు భాగంగా ఆటో కార్మికులకు నెలకు 12,000 రూపాయలు జీవనభృతి ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలు మొత్తం కూడా ప్రైవేట్ పరం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులు రిటైర వుతున్న వారి స్థానంలో మళ్ళీ భర్తీ చేసే పరిస్థితి లేదని, అలాగే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతిలో ఉన్న కార్మికులను పర్మినెంట్ చేయాలని ఈసందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు హాజరై మాట్లాడుతూ మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయుటకై అసెంబ్లీలో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. తదనంతరం సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాసహాయకార్య దర్శి గౌని నాగేశ్వరావు మాట్లాడుతూ మోటర్ కార్మికుల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని 2019 మోటార్ వెహికల్ యాక్ట్ వల్ల రోడ్డు ప్రమాదంలో యాదృచ్ఛికంగా ప్రమాదాలు మరణాలు జరిగినప్పుడు వాహన డ్రైవర్లు భయపడి అక్కడి నుండి వెళ్లిపోయినప్పుడు హిట్ అండ్ రన్ పేరుతో పది సంవత్సరాలు జైలు శిక్ష,పది లక్షల జరిమానా విధించే దుర్మార్గమైన చర్యలకు మోడీ ప్రభుత్వం వడిగట్టిందని ఆయన అన్నారు.టాక్స్ ల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న రోడ్ల మరమ్మతులు చేపట్టే పరిస్థితిలో ప్రభుత్వాలు లేవని దీనితో రోడ్డు ప్రమాదంలో 2023 సర్వే ప్రకారం రోజుకి 1లక్ష 60 వేల యాక్సిడెంట్లు జరుగుతున్నాయని ఆయన అన్నారు.కార్మికులంతా ఐక్యంగా తమ హక్కులను కాపాడుకోవాలని ఆయన కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. మోటార్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి రాసుద్దీన్ పాల్గొని సౌహార్ధ సందేశం ఇచ్చారు.